



తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ



B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231

RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

సబ్ ఎడిటర్లు కావలెను.

ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డిస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.

ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.

సంప్రదించుటకు : 7702866885, 9059324231



సంపుటి-4 సంచిక-334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ శుక్రవారం 28, మార్చి 2025 హైదరాబాద్ పేజీ:16 వెల రూ.6/-


## కేంద్రం నుంచి ఆర్థిక సాయం అందలేదు

### కేరళ సీఎం పినరయి విజయన్

అక్షర విజేత, హైదరాబాద్:



కేరళలోని వయనాడ్‌లో కొండ చరియలు విరిగిపడి భారీగా ఆస్తి, ప్రాణనష్టం వాటిల్లిన ఘటన పెను విషాదం నింపిన విషయం తెలిసిందే. దీంతో అక్కడి బాధిత కుటుంబాల పునరావాసం కోసం నిర్మించనున్న మోడల్ టౌన్‌షిప్‌నకు కేరళ సీఎం పినరయి విజయన్ గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వయనాడ్ బాధితులకు పునరావాసం కోసం కేంద్రం నుంచి ఇప్పటివరకు ఆర్థిక సాయం అందలేదని వెల్లడించారు. పునరావాస పనులకు కేవలం రుణం మాత్రం అందిందని.. అదీ తగినంతగా రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పునరావాసం కోసం కేంద్రం తన మూలధన పెట్టుబడి పథకం నుంచి దాదాపు రూ.529.50 కోట్ల రుణం మంజూరు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా విజయన్ ప్రస్తావించారు. కేంద్రంతో తమకు ఉన్న గత అనుభవాల నుంచి ఇంకేమీ ఆశించలేమన్నారు.

## కక్ష సాధింపు చేస్తే.... కెసిఆర్ కుటుంబం జైలులో ఉండేది

- అందర్ని కలుపుకుని ముందుకు సాగాలనే తన అభిమతము
- గత ప్రభుత్వం రుణమాఫీ చేయాలేదు..
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



అక్షర విజేత, హైదరాబాద్:

తాను కూడా కక్ష సాధింపులకు పాల్పడితే కెటిఆర్ ఎప్పుడో జైలు వెళ్లేవారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.. అందర్ని కలుపుకుని ముందుకు సాగాలనే తన అభిమతమని, అందుకే విపక్ష సహకారాన్ని పదపదే కోరుతున్నానని అన్నారు.. బడ్జెట్ ఆమోద తీర్మానంపై ఆయన మాట్లాడుతూ, గతంలో తనపై జరిగిన అన్యాయాన్ని ప్రస్తావించారు. కొన్ని వ్యక్తులు సలహాలు, సూచనలు ఇవ్వడానికే సిద్ధంగా ఉంటారని, కానీ వాటిని పాటించాల్సిన బాధ్యతను అనుసరించరని

-మిగతా 2లో

## టీటీడీ ఎస్వీ అన్నదాన ట్రస్టుకు భారీగా విరాళాలు..



వివరాలు 2లో..



## డీ లిమిటేషన్‌కు అంగీకరించం

- అసెంబ్లీలో తీర్మానం పెట్టిన సీఎం రేవంత్ రెడ్డి
- ప్రస్తుతం ఉన్న నియోజకవర్గాలను కొనసాగించాలి
- జనాభా తగ్గిన రాష్ట్రాలకు నష్టం కలగనీయెద్దు
- పార్టీలకు అతీతంగా మద్దతు ఇవ్వాలన్న సీఎం రేవంత్ రెడ్డి

వివరాలు 2లో..


## ఉగాది నుంచి సన్నబియ్యం

- ఏప్రిల్‌లో కొత్త రేషన్ కార్డుల జారీ
- 'కాళేశ్వరం' బాధ్యులపై చర్యలు :
- రాష్ట్రంలో 89.1లక్షల రేషన్ కార్డుల
- అసెంబ్లీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

అక్షర విజేత, హైదరాబాద్:

తెల్ల రేషన్ కార్డు దారులకు ఉగాది నుంచి సన్న బియ్యం ఇవ్వనున్నట్టు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలి పారు. బుధవారం శాసనసభలో జరిగిన వివిధ శాఖల పద్దులపై చర్చ సందర్భంగా మంత్రి సమాధానమిస్తూ.. రాష్ట్రంలో 89.1లక్షల రేషన్ కార్డులకు ఏటా 24లక్షల మెట్రిక్ టన్నుల పీడీఎస్ బియ్యాన్ని అదిస్తున్నామని చెప్పారు. అయితే ఆ బియ్యం పక్కదారి పడుతున్నాయనే ఆరోపణల నేపథ్యంలో రాష్ట్రంలోని తెల్లరేషన్ కార్డు ఉన్న కుటుంబాల్లో ప్రతి ఒక్కరికీ 6 కిలోల సన్న బియ్యాన్ని అందించనున్నామని చెప్పారు. రాష్ట్ర జనాభాలో 84శాతం మందికి ఆహార భద్రత కల్పిస్తున్నామని

-మిగతా 2లో



## అవయవదానం చేద్దాం...

### కదిలిరండి కెటిఆర్ పిలుపు

అక్షర విజేత, హైదరాబాద్:



అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా చివరి రోజు గురువారం అవయవ దానం బిల్లును స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అనుమతితో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రవేశపెట్టారు. ఈ క్రమంలో బిల్లుపై చర్చ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. అవయవ దానం బిల్లుకు బీఆర్ఎస్ తరఫున తాము సంపూర్ణ మద్దతును ఇస్తున్నామని ప్రకటించారు. రాష్ట్ర వ్యాప్తంగా జీవన్‌దాన్ ద్వారా 3,724 మంది బాధితులు ఆర్గాన్స్ కోసం దరఖాస్తు చేసుకున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో అవయవ దానానికి అందరినీ ప్రోత్సహించే బాధ్యత ప్రజాపతినిధులుగా అందరిపై ఉందని అన్నారు. ఈ విషయంలో పార్టీ అందరి

-మిగతా 2లో


## పన్నుల నుంచే ఖజానాకు రూ.61.83 శాతం నిధులు

### ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

అక్షర విజేత, హైదరాబాద్:



తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శాసనసభలో కాగ్ నివేదికను ప్రవేశపెట్టారు. 2023-24 ఆర్థిక ఏడాది ఫైనాన్స్ అకౌంట్స్, అప్రోప్రియేషన్ అకౌంట్స్‌పై కాగ్ నివేదిక సమర్పించారు. ఇందులో 2023-24 బడ్జెట్ అంచనా రూ.2,77,690 కోట్లు, చేసిన వ్యయం రూ.2,19,307 కోట్లుగా పేర్కొన్నారు. బడ్జెట్ అంచనాలో 79 శాతం వ్యయం అయిందని తెలిపారు. ఆమోదం పొందిన బడ్జెట్ కంటే అదనంగా అంచనాల్లో 33 శాతం ఖర్చు అయింది. ఖజానాకు పన్ను ఆదాయం నుంచే 61.83 శాతం నిధులు చేకూరాయి. 2023-24లో వడ్డీల చెల్లింపుల కోసం రూ.24,347 కోట్లు.. వేతనాలకు రూ.26,981 కోట్లు ఖర్చు అయింది.



## అరుణాచల్ ప్రదేశ్‌లో భూకంపం

అక్షర విజేత, హైదరాబాద్:

అరుణాచల్ ప్రదేశ్‌లోని బిచోమ్ ప్రాంతంలో గురువారం మధ్యాహ్నం భూకంపం సంభవించింది. భూమికి 10 కిలోమీటర్ల లోతులో స్వల్ప భూకంపం వచ్చింది. రిక్టర్ స్కేల్‌పై 2.8 తీవ్రతతో ప్రకంపనలు వచ్చాయని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ తెలిపింది. ఇది తక్కువ తీవ్రత కలిగి ఉండటంతో పెద్దగా ప్రభావం చూపలేదని స్పష్టం చేసింది.


## ప్లాస్టిక్‌ను ఎవరూ వాడొద్దు

### మంత్రి కొండా సురేఖ



వివరాలు 2లో..

# కక్ష సాధింపు చేస్తే.... కెసిఆర్ కుటుంబం జైలులో ఉండేది



విమర్శించారు. తనపై రాజకీయ కక్ష సాధింపుతో వ్యవహరించారని, అందువల్లే చంచల్‌గూడ జైల్లో అత్యంత కఠినమైన నక్సలైట్ సెల్‌లో 16 రోజులు ఉంచారని తెలిపారు. జైల్లో ఉన్న సమయంలో కనీస సౌకర్యాలు కూడా కల్పించలేదని, సెల్‌లో ట్యూబ్‌లైట్ సరిగా పనిచేయక పోవడంతో అక్కడ బల్లులు, పురుగులు వేధించేవని వివరించారు.

లైట్ ఆపాలని కోరినప్పటికీ పై నుంచి ఆదేశాలొచ్చాయని తిరస్కరించారని చెప్పారు.ఆ కఠిన పరిస్థితులను అధిగమించి, పరిపాలనను కోపం ప్రదర్శించకుండా ముందుకు తీసుకెళు న్నానని తెలిపారు. తన ప్రమాణం స్వీకరించిన రోజు ఆసుపత్రిలో చేర్చాడు దేవుడు.. తన బిడ్డ లగ్గానికి కూడా అభ్యంతరం తెలిపారని గుర్తు చేశారు. కండిషన్ బెయిల్ మీద విడుదలై వచ్చానని, కానీ రాజకీయ కక్ష సాధింపులో తాను ఎప్పుడూ దిగజారలేదని స్పష్టంగా చెప్పారు.

గత ప్రభుత్వం తన కుటుంబంపై ఎలా వ్యవహరించిందో అందరికీ తెలుసని, తాను కక్ష సాధించాలనుకుంటే వారి కుటుంబం మొత్తం జైలులో ఉండేదని పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో కేసీఆర్ కుటుంబం కోసం జైల్లో డబుల్ బెడ్ రూమ్ కట్టిస్తానని హామీ ఇచ్చినప్పటికీ, ఆ హామీ కూడా నెరవేరలేదని ఎద్దేవా చేశారు. తనను కించపరిచేందుకు, తనపై బూతులు మాట్లాడించేందుకు కొన్ని వ్యక్తులను ఉపయోగించినా, తాను మౌనంగా ఉండిపోయానని సీఎం తెలిపారు.

**విచక్షణాధికారం ఉపయోగిస్తే**

ముఖ్యమంత్రి విచక్షణాధికారులు ఉపయోగిస్తే మీరు ఒక్కరైనా బయట ఉండేవారా..? అని ఆయన ప్రశ్నించారు. గత ప్రభుత్వం ఎన్నికల ముందు ఏకమొత్తంలో రూ.లక్ష రుణమాఫీ చేస్తామన్నారని, ఎన్నిలయ్యాక రుణమాఫీకి ఐదేళ్ల సమయం పట్టిందని మండిపడ్డారు రేవంత్ రెడ్డి. రెండోసారి రుణమాఫీ చేస్తామని అధికారంలోకి వచ్చి.. నాలుగేళ్లు చేయలేదన్నారు. పదేళ్లలో 21 లక్షల మంది రైతులకు 16,908 కోట్లు రుణమాఫీ చేశారు. మేం 25 లక్షల మంది రైతులకు రూ.20వేల కోట్లు రెండు లక్షల చొప్పున రుణమాఫీ చేశామని ఆయన తెలిపారు. రైతుబంధు ఎన్నికల కోడ్‌ను అడ్డం పెట్టుకొని వారు పారిపోయారని, వారు ఎగ్గొట్టిన డబ్బును తాను సీఎం అయ్యాక చెల్లించాను అని ఆయన పేర్కొన్నారు. మొదటి విడత రూ.7625 కోట్లు నేను చెల్లించా అని తెలిపారు.మేం అధికారంలోకి వచ్చాక రైతు భరోసా పథకం కింద రూ.12 వేల కోట్లు చెల్లించామన్నారు. వాళ్లు వరి పండించి రూ.4500కు అమ్ముకున్నారని, పేద రైతులకు మాత్రం వరేస్తే ఉరే అని ప్రచారం చేశారన్నారు. మేం వరి వేయమని చెప్పి, బోనస్ కూడా ఇచ్చామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఉచిత కరెంట్ కనిపెట్టిందే కాంగ్రెస్ అని, మీరు పదేళ్లు చేయలేని పనులు పది నెలల్లో చేసి చూపామని కళ్లల్లో నిప్పులు పోసుకుంటున్నారన్నారు. కడుపులో కత్తులు పెట్టుకొని మాట్లాడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. వారి హయాంలో అకాల వర్షాలకు ఏనాడు నష్టపరిహారం ఇవ్వలేదని, మేం నష్టపరిహారం చెల్లించామన్నారు. కష్టపడి పనిచేస్తున్నానని ప్రతిపక్ష నాయకుడు చెప్పొచ్చు కదా అని సీఎం రేవంత్ వ్యాఖ్యానించారు. రాష్ట్రానికి నాలుగు రకాలుగా అప్పు చేసుకునే అవకాశం ఉంటుందని, మూడు రకాల అప్పులు కలిపి తెలంగాణ ఏర్పడే నాటికి 90 వేల 160 కోట్ల అప్పు ఉండేదన్నారు. 1 డిసెంబర్ 2023 నాటి అప్పు రూ. 6,69,257 కోట్లు అని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు.

**మీరంతా జైలుకు పోవడం ఖాయం**

మీరు కట్టిన ప్రాజెక్టులు కూలిపోయినా నీళ్లు ఇవ్వడానికి ఉందని బీఆర్ఎస్ నేతలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం నుంచి నీరు తీసుకోకపోయినా పంటలు పండించాం అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజలను తప్పుదారి పట్టించకండని, లగచర్లలో జరిగిందంటున్నారు.. మరి ఆనాడు మల్లన్నసాగర్‌లో జరిగింది ఏంటి అని సీఎం రేవంత్ ప్రశ్నించారు. కొండపోచమ్మ సాగర్ నుంచి మీ ఫాంహౌజ్‌కు నీరు తీసుకెళ్లారా లేదా.. ప్రాజెక్టులు కట్టిందే మీ ఫామ్‌హౌజ్‌ల కోసం అని సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ప్రాజెక్ట్‌ల దగ్గర ఎవరికి ఫాంహౌజ్‌లు ఉన్నాయో నిజనిర్ధారణ కమిటీ వేద్దామా.? అని సీఎం రేవంత్ వ్యాఖ్యానించారు. దుర్మార్గమైన ఆలోచన మీకు ఉంటుంది.. మాకెందుకు ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. భూమి కోల్పోయినప్పుడు రైతులకు బాధ ఉంటుంది.. లగచర్లలో అసైన్డ్ భూములకు కూడా 20 లక్షలు ఇచ్చాం అని రేవంత్ రెడ్డి తెలిపారు.అధికారులను చంపండి అని మీ మాజీ ఎమ్మెల్యే చెప్పింది పబ్లిక్ డొమైన్‌లో ఉందని, కేటీఆర్, హరీష్ చూసుకుంటారని మీ మాజీ ఎమ్మెల్యే అన్నారని రేవంత్ పేర్కొన్నారు. మీరు అత్యంత అవినీతి చేసిన ప్రాజెక్ట్ మీద కమిషన్ విచారణ జరుగుతోందని, విద్యుత్ కొనుగోళ్లపై కమిషన్ నివేదిక ఇచ్చిందన్నారు. తొందర్లోనే వీరు జైలుకు వెళ్తారు.. వచ్చే సభలో కాళేశ్వరం విచారణ నివేదికపై చర్చ పెడదాం అని ఆయన అన్నారు. టెండర్ ప్రక్రియలోనే వీళ్లు జైలుకు పోతారని రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కమీషన్ల కోసం ప్రాజెక్టులు రీడిజైన్ చేశారన్నారు. తెలంగాణ జాతిపిత అని చెప్పుకునే కేసీఆర్‌ను కామారెడ్డిలో ప్రజలు ఓడించారన్నారు. నేను ఓడిపోయినా.. నిన్ను కూడా ఓడిస్తా అని కేసీఆర్‌కు అప్పుడే చెప్పానన్నారు సీఎం రేవంత్. ఏడాదిలో 2 లక్షల కోట్ల పెట్టుబడి తీసుకొచ్చానన్నారు. ఇది నా సమర్థత అని ఆయన రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. కేటీఆర్ గుంటూరులో చదివిన తెలివితేటలు ఇక్కడ చూపాలనుకుంటున్నాడు అంటూ సీఎం విమర్శనాస్త్రాలు సంధించారు.

# డీ లిమిటేషన్‌కు అంగీకరించం

**అక్షర విజేత, హైదరాబాద్:**

లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనకు ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం అసెంబ్లీ సమావేశాల్లో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అనుమతితో సీఎం రేవంత్ రెడ్డి లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనకు వ్యతిరేకంగా తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డీలిమిటేషన్‌పై రాష్ట్రాల అభిప్రాయాలను తీసుకోకపోవడాన్ని సభ తీవ్రంగా ఖండిస్తోందని అన్నారు. పునర్విభజనతో జనాభా తగ్గిన రాష్ట్రాలు నష్టపోకూడదని అన్నారు. ప్రస్తుతం ఉన్న నియోజకవర్గాలను మాత్రమే కొనసాగించాలని తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా తాము డిమాండ్ చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో అసెంబ్లీ నియోజకవర్గాలను 153కు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత జనాభాను ప్రాతిపదికగా తీసుకుని ఎస్సీ, ఎస్టీ సీట్లను కూడా పెంచాల్సిన అవశ్యకత ఉందన్నారు.

**25 ఏళ్లుగా నిలిపేశారు**

1971లో రాజ్యాంగ సవరణతో డీలిమిటేసన్ ప్రక్రియను 25 ఏళ్లుగా నిలిపేశారని సభ దృష్టి తీసుకొచ్చారు. ప్రస్తుతం పునర్విభజనపై నేటికి అదే గందరగోళం నెలకొందని కామెంట్ చేశారు. ఇటీవల తమిళనాడులో సీఎం స్టాలిన్ సమావేశం ఏర్పాటు చేశారని, జనాభా ఆధారంగా చేసే నియోజకవర్గాల పునర్విభజనను ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించబోమని తీర్మానం చేశామని గుర్తు చేశారు. జనాభా ఆధారంగా చేసే నియోజకవర్గాల పునర్విభజనను వాజ్‌పేయ్ కూడా వ్యతిరేకించారని పేర్కొన్నారు. కానీ, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను సంప్రదించకుండానే జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ ప్రక్రియను చేపడుతోందని మండిపడ్డారు. పునర్విభజనపై సెంట్రల్ గవర్నమెంట్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదంటూ కొందరు కామెంట్ చేస్తున్నారని, కానీ జనాభా నియంత్రణపై కేంద్రం ఆదేశాలను దక్షిణాది రాష్ట్రాలు పాటించాయని, ఉత్తరాది రాష్రాలు జనాభాను నియంత్రించ లేదని ఆరోపించారు.

**కేంద్రంలో అధికారంలో ఉన్నపార్టీ ప్రయోజనం కోసం**

కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ ప్రయోజనం కోసం జమ్ముకశ్మీర్, అసోంలో అసెంబ్లీ నియోజవర్గాలను పెంచారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. కానీ, ఏపీ పునర్విభజన చట్టంలో అసెంబ్లీ సీట్లను పెంచాలని.. స్పష్టం పేర్కొన్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోవట్లేదని ధ్వజమెత్తారు. సౌత్ స్టేట్స్‌కు ప్రస్తుతం లోక్‌సభలో 24 శాతం ప్రాతినిధ్యం ఉందని, ఒకవేళ డీలిమిటేషన్ జరిగితే దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం 19 శాతానికి పడిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనలో రాష్ట్రంలోని అన్ని పార్టీలు ఒకే మాటపై ఉండాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం పెట్టే తీర్మానానికి పార్టీలకు అతీతంగా తమ మద్దతును ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

## అవయవదానం చేద్దాం...

తరఫున తాను మాట్లాడంలేదని.. వ్యక్తిగతంగా తాను అవయవ దానానికి సిద్ధంగా ఉన్నానని కేటీఆర్ ప్రకటించారు. స్పీకర్ ఆధ్వర్యంలో అసెంబ్లీ అవరణలో అవయవ దానంపై పేపర్ సైనింగ్ క్యాంపెయిన్ నిర్వహించాలని కోరారు. అన్ని నియోజకవర్గాల్లోనూ అవయవ దానంపై క్యాంపులు ఏర్పాటు చేయాలని.. ఆ విషయంలో తాను ముందు ఉంటానని పేర్కొన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యేలు అందరూ అవయవ దానంపై ప్రతిజ్ఞ చేయాలని కోరారు. అసెంబ్లీ నుంచి ప్రజలకు సందేశం పంపాలని స్పీకర్‌కు కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.

# ప్లాస్టిక్‌ను ఎవరూ వాడొద్దు : మంత్రి కొండా సురేఖ

**అక్షర విజేత, హైదరాబాద్:**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి కొండా సురేఖ స్టీల్ క్యారియర్ అందజేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా 'సే నో టు ప్లాస్టిక్' అనే నినాదంతో తెలంగాణ శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులకు ఆమె జూట్ బ్యాగు, పుస్తకం, కాపర్ బాటిల్, స్టీల్ క్యారియర్, బట్ట సంచులను పంపిణీ చేశారు. తెలంగాణలో ఎవరూ ప్లాస్టిక్ వాడవద్దని, పర్యావరణాన్ని నష్టపరచొద్దని మంత్రి సురేఖ పిలుపునిచ్చారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేతుల మీదుగా 'ప్లాస్టిక్ వినియోగం %-% ప్రమాద ఘంటికలు' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖతో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు (పీసీబీ) మెంబర్ సెక్రటరీ రవి పాల్గొన్నారు.

## ఉగాది నుంచి సన్నబియ్యం

చెప్పారు. బియ్యంతో పాటు త్వరలో ఇతర నిత్యావసర వస్తువులను కూడా చౌకధరల దుకా ణాల ద్వారా అందించనున్నట్టు పేర్కొన్నారు. అర్హులైన పేదలందరికి ఏప్రిల్ నుంచి కొత్త రేషన్ కార్డులు ఇస్తామని చెప్పారు. భౌతికంగా కార్డుల జారీలో ఆలస్యమైనా పోర్టల్‌లో పేరున్న వారికి సన్న బియ్యాన్ని అందజేస్తామని హామీ ఇచ్చారు. రేషన్‌కార్డు ఉన్న వారు రాష్ట్రంలో ఎక్కడైనా సరుకులు తీసుకునే విధానాన్ని అమలు చేస్తున్నామని వివరించారు. నీటి పారుదల ప్రాజెక్టుల కోసం బడ్జెట్‌లో పెట్టిన నిధుల్లోంచి సగం వరకు గత ప్రాజెక్టులకు తెచ్చిన అప్పులు, వాటి వడ్డీలు చెల్లించేందుకే వెచ్చించాల్సి వస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రం లోని అన్ని ప్రాంతాలను ప్రభుత్వం సమ దృష్టితో చూస్తోందని తెలిపారు. నిధుల కేటాయిం పులో ప్రాంతాల వారీగా ఎలాంటి వివక్షను పాటించడం లేదని స్పష్టం చేశారు. కాళేశ్వరం ఆనకట్టల డిజైన్, నిర్మాణం, నిర్వహణలో తీవ్రమైన లోపాలు ఉన్నాయని అన్నారు. డీపీఆర్‌లో షీట్ పైల్స్ ఉంటే.. నిర్మాణంలో సీకెంట్ పైల్స్ వాడారని చెప్పారు. కాళేశ్వరం తప్పిదాలకు బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు. ఎస్ఎల్‌బీసీ సొరంగ ప్రమాదం దురదృష్టకరమనీ, బాధితులకు న్యాయం చేస్తామని చెప్పారు. తమ్మిడిహట్టి వద్ద ఆనకట్ట నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఆర్థిక, సాంకేతిక పరిశీలన కొనసాగుతోందని తెలిపారు. వీలైనంత త్వరగా పనులు చేపడతామన్నారు. తక్కువ ఖర్చుతో త్వరితగతిన ఎక్కువ ఆయకట్టుకు నీరిచ్చే ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.



## టీటీడీ ఎస్వీ అన్నదాన ట్రస్టుకు భారీగా విరాళాలు..

**అక్షర విజేత, అమరావతి:**



ఇటీవల తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) భక్తుల నుంచి భారీ విరాళాలు అందుకుంటోంది. ఇవాళ ఏకంగా రూ.2.45 కోట్లు విరాళాల రూపంలో అందాయి. దీనికి సంబంధించిన వివరాలను టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. టీటీడీ చేపడుతున్న వివిధ పథకాలకు భక్తులు పెద్ద మొత్తంలో విరాళాలు ఇచ్చారని తెలిపారు. చెన్నైకి చెందిన జినేశ్వర్ ఇన్ ఫ్రా వెంచర్స్ సంస్థ టీటీడీ ఎస్వీ అన్నదాన ట్రస్టుకు రూ.1 కోటి విరాళం అందించగా, శ్రీలంకకు చెందిన మరో భక్తుడు అన్నప్రసాదం ట్రస్టుకు రూ.1 కోటి విరాళం ఇచ్చాడని బీఆర్ నాయుడు వివరించారు. నోయిడాకు చెందిన పసిఫిక్ బీపీవో ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ శ్రీవెంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు రూ.45 లక్షలు విరాళంగా అందించినట్టు తెలిపారు.

# సభ వీడనున్న పెద్దలకు ఘన సత్కారం..





**అక్షర విజేత, హైదరాబాద్:**

శాసనమండలిలో పదవీ కాలం పూర్తి చేసుకున్న సభ్యులను ఘనంగా సత్కరించారు. శాసనమండలి ఆవరణలో జరిగిన కార్యక్రమంలో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పదవీ కాలం పూర్తి చేసుకున్న తొమ్మిది మంది సభ్యులను సత్కరించారు.మార్చి 29వ తేదీతో పదవీ కాలం ముగుస్తున్న టీ.జీవన్ రెడ్డి , కూర రఘోత్తమ రెడ్డి, అలుగుబెల్లి నర్సిరెడ్డి, మహమూద్ అలీ, సత్యవతి రాథోడ్, శేరి సుభాష్ రెడ్డి, యెగ్గె మల్లేశం, మిర్జా రియాజుల్ హుస్సేన్ ఎఫెండీతో పాటు మే 1 వ తేదీతో పదవీ కాలం పూర్తి చేసుకుంటున్న ఎంఎస్ ప్రభాకర్ రావుని సత్కరించారు.ఈ కార్యక్రమంలో మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్, మంత్రులు డి. శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహా, పలువురు శాసనమండలి సభ్యులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# పదోన్నతులు పోలీసులకు మరింత బాధ్యతను పెంచుతాయి

**పదోన్నతులు జీవన శైలిని మార్చే విధంగా ఉత్సాహాన్ని కలిగిస్తాయి**

**జె. బాలమల్లయ్య, ఏఎస్ఐ నుండి ఎస్ఐ ప్రమోషన్ పొందారు. పోలీస్ స్టేషన్ భూంపల్లి**

**ఏ వెంకట్ రెడ్డి, ఏఆర్ కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్ ప్రమోషన్ పొందారు, సిఎఆర్ హెడ్ క్వార్టర్ సిద్దిపేట**



అక్షర విజేత సిద్ధిపేట

గురువారం రోజు మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్ ని కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అభినందించారు.పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ ఐపీఎస్ మాట్లాడుతూ పోలీస్ శాఖలో పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతాయన్నారు.పదోన్నతులు పొందిన పోలీస్ సిబ్బంది రెట్టింపు ఉత్సాహంతో ప్రజలకు సేవలు అందించాలని కోరారు. పోలీసు శాఖలో క్రమశిక్షణతో బాధ్యతగా విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించే ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు, గౌరవ మర్యాదలు లభిస్తాయని తెలియజేశారు,ఎస్ఐగా, హెడ్ కానిస్టేబుల్ ప్రమోషన్ రావడంతో ఆనందం వ్యక్తం చేసి ఉన్నత అధికారులకు ధన్యవాదలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్ కార్తీక్, తెలంగాణ రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి. పాల్గొన్నారు.



# రంజాన్ పండుగ కావలసిన ఏర్పాట్లను పరిశీలించిన కమిషనర్ అశ్రిత్ కుమార్



అక్షర విజేత సిద్ధిపేట

రంజాన్ పండుగ సందర్భంగా గద్ద బొమ్మ వద్ద ఉన్నటువంటి ఈద్గా గ్రౌండ్ లో ఏర్పాట్లను పరిశీలించిన కమిషనర్ అశ్రిత్ కుమార్,వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు,మాజీ చైర్మన్ కడవేర్గు రాజనర్సు రంజాన్ పండుగను పురస్కరించుకుని ప్రతి సంవత్సరం లాగానే పురపాలక సంబంధిత ఏర్పాట్లను చేయడం జరుగుతుందని పారిశుద్ధ్య పనులు,త్రాగునీరు, టెంట్లు,సౌండ్ సిస్టం వంటి ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పురపాలక సంబంధిత ఏర్పాట్లు సంబంధించిన లోపాలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని కమిషనర్ సూచించారు.మంచి ప్రశాంత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలపడం జరిగింది.వారి వెంట పలువురు కౌన్సిల్ సభ్యులు , ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు



అక్షర విజేత సిద్దిపేట

సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016, యాక్ట్, 22 (1) (ఏ )నుండి (ఎఫ్ ) మరియు 22 (2) (ఏ) %ఎ% ( బి), %ఎ% 22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 నో 9 ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం 29 తారీకు-03 నెల-2025 ఉదయం 6:00 నుండి 13-తారీకు 04-నెల 2025 ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుంది.కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు,సభలు,సమావేశాలు నిర్వహించకూడదు. పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి, బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాము. శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ సూచించారు.సిద్దిపేట కమిషనరేట్ పరిధిలో డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు 29 తారీకు-03 నేల-2025 ఉదయం 6 గంటల నుండి 13 తారీకు-04 నెల-2025 ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుంది.సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ 7(1) 2016, యాక్ట్, సెక్షన్ 55 డి బి (ఏ), 45 బిడి (ఏ), 65బిడి (ఏ), 30 పోలీస్ యాక్ట్ 1861, రూల్ నెంబర్ 8 నోస్ పొల్యూషన్,రెగ్యులేషన్ %ఎ% కంట్రోల్ రూల్స్ 2000 ప్రకారం పోలీస్ కమిషనర్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా శబ్ద కాలుష్యం నుండి కాపాడేందుకు భారీ సౌండ్లతో కూడిన డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు విధించడం జరిగింది. మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి అధికారుల అనుమతి పొందాలని సూచించారు. పై నిబంధనలు ఉల్లంఘించి డీజే వినియోగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.పై నిబంధనలు ఉల్లంఘించిన వారిపై సెక్షన్ 223 బి ఎన్ ఎస్, సెక్షన్ 70(ఏ), 70(బి) 70 సీ, 76, సిటీ పోలీస్ యాక్ట్ 1348 ఫాస్లి సెక్షన్ 76, సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని అన్నారు.

# నీటిని వృధా చేయకండి ఇది మన ప్రాణాదారం




అక్షర విజేత, మోర్తాడ్ :

నీటిని వృధా చేయకండి ఇది మన ప్రాణాధారం అని మోర్తాడ్ ఎంపీడీవో తిరుమల దేవి అన్నారు. మోర్తాడ్ మండలంలోని శెట్ పల్లీ గ్రామంలో గురువారం చలివేంద్రం ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలోని నీటి ట్యాంకుల వద్ద ఉన్న కుళాయిల ద్వారా నీరు వృధా కాకుండా అరికట్టే విధంగా గ్రామంలో ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కరుణ ట్రస్ట్ చైర్మన్ తుమ్మల మహేష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, కారోబర్ పృథ్వీరాజ్, పంచాయతీ సిబ్బంది రాజకుమార్, దేవన్న, భూమన్న, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణి

**ముఖ్యమంత్రి సహాయ నిధిని ప్రజలు సద్వినియోగంచేసుకోవాలి**

**గజ్వేల్ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి**



అక్షర విజేత గజ్వేల్:

గజ్వేల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ సహకారంతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను గజ్వేల్ నియోజకవర్గం లోని వివిధ గ్రామాలకు చెందిన 44 మంది లబ్ధిదారులకు,కళ్యాణి28000,కనకయ్య 34000,లక్ష్మి 48000, సయ్యద్ అజ్మత్ 60000, శ్రీనివాస్ 60000, భాగ్యమ్మ60000,మహేందర్ 54000,చంద్రయ్య 20000,లక్ష్మి 16000,పెద్ది సువర్ణ 60000,

మల్లయ్య 11500,చిన్న రాములు 17000,అనూష 28000,కిష్టయ్య 16000,యాదగిరి 9000,పోచమ్మ=28000,కిష్టయ్య 60000,ఈదమ్మ 60000,నరసింహారెడ్డి 60000,నరేష్ 19000

వెంకట్ రెడ్డి 60000,శివ కుమార్ 17500,కిషన్ 18000,కరుణాకర్ రెడ్డి 26000,నరసమ్మ 60000,బాల్రెడ్డి 24000,లక్ష్మి 60000,మమత 16000,లక్ష్మి 24000,భవాని 40500,శ్రీనివాస్ 13500,కరుణాకర్ 9000,నందిని 20500,భూలక్ష్మి 25500,మల్లయ్య 18000,ప్రతాప్ రెడ్డి 120000,స్వామి 12000,మహేందర్ రెడ్డి 30000,ఐలవ్వ 39000,నాగమణి 28500,మల్లయ్య 31500 లబ్ధిదారులకు

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గజ్వేల్ బి ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డిఅందజేశారు.

ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధిని ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న వారు సద్వినియోగం చేసుకోవాలని వంటేరు కోరారు. గతంలోని కేసీఆర్ ప్రభుత్వంలో లక్షలాదిమందికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆదుకోవడం జరిగిందని వంటేరు ప్రతాప్ రెడ్డి తెలిపారు. ప్రైవేట్ ఆస్పత్రులలో చికిత్స కోసం ప్రజలు బయట నుండి అప్పులు చేసి వైద్యాన్ని చేయించుకోవడం జరుగుతుందన్నారు. గతంలోని కెసిఆర్ ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ చెక్కుల మంజూరు లో గరిష్ట మొత్తాన్ని ఇచ్చేది అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరులో కూడా కోతలను విధించడం తక్కువ అమౌంట్లు సాంక్షన్ చేయడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచించి సీఎం రిలీఫ్ ఫండ్ నిధులను పెంచి ఎంఆర్ఎఫ్ అప్లికేషన్ పెట్టుకున్న వారికి గరిష్ట మొత్తం మంజూరు చేసి ఆదుకోవాలని తెలిపారు .

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి, ఆత్మ కమిటీ మాజీ మండల పార్టీ అధ్యక్షులు బెండ మధు, నూనె కుమార్ యాదవ్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ఉడెం కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు గుంటుకు రాజు, బొగ్గుల చందు, సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్ గుప్తా, స్వామి, బాపురెడ్డి, నాయకుల అహ్మద్, వేముల గట్టు ఉపసర్పంచ్ బాలకిషన్,హన్మంతు రెడ్డి, అశోక్, లక్ష్మణరావు, రజనీకాంత్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రతినిధులు తదితరులుపాల్గొన్నారు..

# కమ్మర్ పల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం



అక్షర విజేత, మోర్తాడ్ :

కమ్మర్ పల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఎంపీడీవో రాజు శ్రీనివాస్ కమ్మర్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంకేట్ రవి ఏఎంసీ వైస్ చైర్మన్ సుంకేట్ బుచ్చన్న గ్రామ కమిటీ అధ్యక్షుడు భోగ రామస్వామి గ్రామ పంచాయతీ కార్యదర్శి గంగా జమున కాంగ్రెస్ నాయకులు బుచ్చి మల్లయ్య చలివేంద్రం ప్రారంభించారు. వేసవికాలంలో ప్రజలకు తాగునీరు కోసం చలివేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎంపీడీవో అన్నారు ప్రతి ఒక్కరు నీటిని వృధా కాకుండా అరికట్టే విధంగా ప్రతి గ్రామంలో అవగాహన కల్పించాలని సూచించారు.

# బీసీల హక్కుల సాధనకై ఛలో ఢిల్లీ

**ఢిల్లీ పోస్టర్ల కరపత్రాలను ఆవిష్కరించిన బీసీ నాయకులు**

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 2వ తేదీన తలపెట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కరపత్రాలను నిజామాబాద్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నరాల సుధాకర్ మాట్లాడుతూ బీసీల హక్కుల సాధనకై బీసీల పోరు గర్జనకు పిలుపునిచ్చిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ మేమెంతో మాకంత వాటా అనే నినాదంతో ఏప్రిల్ 2న ఢిల్లీలో బీసీల పోరు గర్జన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా కులగనన చేపట్టాలని అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు 42శాతం కు పెంచుతూ అసెంబ్లీలో చేసిన చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఈ పార్లమెంటు సమావేశాలలోని ప్రవేశపెట్టి రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లా నుండి పెద్ద ఎత్తున



బీసీలు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం పోస్టర్లను నగరంలోని కేర్ డిగ్రీ కళాశాలలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఆంజనేయులు, గంగాకిషన్, రవీందర్,దర్శనం దేవేందర్,కొయ్యడ శంకర్,శ్రీలత,చంద్రమోహన్,చంద్రకాంత్,ద ారం భూమన్న, బాలన్న,అజయ్,వాసం జయ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కోటి తలంబ్రాల దీక్షలో పాల్గొన్న జడ్జి ప్రియాంక

**గోటితో వడ్లను ఓలిచి రామకోటి రామరాజుకు అందజేశారు**

**రామయ్య కల్యాన తలంబ్రాలలో పాల్గొనడం నా అదృష్టం అన్న జడ్జి**

**రామకోటి రామరాజు కృషి అమోగమన్న జడ్జి ప్రియాంక**



అక్షర విజేత గజ్వేల్:

భద్రాచల సీతారాముల కళ్యానానికి శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ అందించే కోటి తలంబ్రాల దీక్షలో గురువారం రోజు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి. ప్రియాంక పాల్గొని రామనామ స్మరణ చేస్తూ గోటితో వడ్లను ఓలిచి సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజుకు తన నివాసంలో అందజేసి రామభక్తిని చాటుకున్నారు. అనంతరం జడ్జి ప్రియాంక మాట్లాడుతూ మొదటి సారిగా నేను ఈ గోటి తలంబ్రాల కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు. మనము భద్రాచలం వెళ్లలేకపోయినా కూడా మన చేతులతో ఓలిచిన తలంబ్రాలు భద్రాచల సీతారాముల కల్యానానికి వెళ్లడం అదృష్టం అన్నారు. ప్రతి ఒక్కరూ కూడా హిందూ సనాతన ధర్మాన్ని కాపాడాలన్నారు. ఇలాంటి పుణ్య కార్యక్రమంలో మమ్మల్ని కూడా బాగా స్వాములను చేసిన రామకోటి రామరాజు కృషి, పట్టుదల అమోగం అన్నారు. బిజీగా ఉన్నా కూడా రామభక్తికి సమయం ఇచ్చినందుకు జడ్జి కీ రామకోటి సంస్థ ద్వారా సీతారాముల జ్ఞాపికను అందజేసి రామక కోటి రామరాజు సన్మానించారు.

# విద్యాధికారులకు సన్మాన కార్యక్రమం



అక్షర విజేత గజ్వేల్ :

జగదేవపూర్ మండలం విద్యాధికారి ఉదయభాస్కర్ రెడ్డి కి మరియు నూతనంగా వచ్చిన విద్యాధికారి మాధవరెడ్డి లకు జగదేవపూర్ మండల సమగ్ర శిక్ష ఉద్యోగుల ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగ అధ్యక్షులు మల్లని దయానంద్, ప్రధాన కార్యదర్శి ఆకుల కరుణాకర్, కోశాధికారి రమణ కుమార్, మరియు సమగ్ర శిక్ష ఉద్యోగులు. గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు. మండలం లోని ఉపాధ్యాయ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కమ్మర్పల్లి లో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన



అక్షర విజేత, మోర్తాడ్ :

కమ్మర్పల్లి మండల కేంద్రంలోని ఎన్ఆర్ఈజీ ఎస్ ద్వారా వచ్చిన 40 లక్షల రూపాయలతో నిధులతో గురువారం కమ్మర్పల్లి ఏఎంసి చైర్మన్ పాలెపు నరసయ్య కొబ్బరికాయ కొట్టి సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మండల కేంద్రానికి ఎన్ ఆర్ ఈ జి ఎస్ ద్వారా 40 లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు నిధులను మంజూరు చేసిన జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ముత్యాల సునీల్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సీసీ రోడ్ల నిర్మాణం పనులను వేగవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంకేట్ రవి ఏఎంసి వైస్ చైర్మన్ సుంకేట్ బుచ్చన్న కాంగ్రెస్ నాయకులు గంగారెడ్డి బుచ్చి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిఈఐఆర్ టెక్నాలజీ 94ఫోన్లు స్వాధీనం



అక్షర విజేత సిద్ధిపేట

పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్ మాట్లాడుతూ

సెల్ ఫోన్ ఎక్కడైనా పడిపోయిన,ఎవ్వరైనా దొంగలించక పోయినా వెంటనే సీఈఐఆర్ సి ఈ ఐ ఆర్ సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్. లో డాటా నమోదు చేయాలి ఫోన్ రికవరీ చేసే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఫోన్ దొరికిన బాధితులు మీ బంధువులలో,మీ గ్రామాలలో మీ స్నేహితులలో ఎవరిదైనా ఫోన్ దొంగతనం జరిగిన ఎక్కడైనా పడిపోయిన వెంటనే పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేయాలి అనే విషయం పై వారందరికీ అవగాహన కల్పించాలని సూచించారు. సెల్ఫోన్ పోయిందా అయితే టెన్షన్ పడకండి వెంటనే, సీ ఈ ఐ ఆర్ లాగిన్ అయి వివరాలు నమోదు చేసుకుంటే తొందర్లోనే ఫోన్ ఎక్కడుందో కనిపెట్టొచ్చని తెలిపారు. ప్రస్తుత రోజుల్లో చిన్న వాళ్ల నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరి జీవితంలో సెల్ఫోన్ ఒక భాగమైపోయింది. ఒక్కోసారి ఫోన్ కనిపించకపోయినా ఎక్కడైనా పోగొట్టుకున్నా ఎవరైనా దొంగిలించినా ఆ బాధ వర్ణణాతీతం. ఈ సమస్యను అధిగ మించేందుకు కేంద్ర ప్రభుత్వం ఒక వెబ్ సైటను అందుబాటు లోకి తీసుకొచ్చింది.. అదే సీఈఐఆర్ సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ సెల్ఫోన్ పోయిన వెంటనే సీ ఈ ఐ ఆర్ వెబ్సైట్ లో పూర్తి వివరాలు నమోదు చేస్తే వీలైనంత తొందర గా దొరికే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. సీ ఈ ఐ ఆర్ వర్టికల్ సిబ్బంది నలుగురు కానిస్టేబుళ్లు ఫోన్ల రికవరీలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు అభినందించి అప్రిసియేషన్ సర్టిఫికెట్ అందజేసిన పోలీస్ కమిషనర్. అనిల్, వన్ టౌన్ కానిస్టేబుల్. సౌందర్య,సిద్దిపేట టూ టౌన్ కానిస్టేబుల్.. లక్ష్మీ, దుబ్బాక కానిస్టేబుల్.. రవి,గజ్వేల్ కానిస్టేబుల్.. ఫోన్లు దొరికిన బాధితుల అభిప్రాయాలు పోయిన ఫోన్లు మళ్లీ దొరకదు అనుకున్నాము, కానీ సిద్దిపేట పోలీసులు నూతన టెక్నాలజీ ఉపయోగించి ఫోన్లు రికవరీ చేసి అందించినందుకు సంబంధిత బాధితులు ఆనందం వ్యక్తం చేసి పోలీస్ కమిషనర్ కి పోలీస్ అధికారులకు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి, ఐటీ సెల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, ఎస్బి ఇన్స్పెక్టర్లు కిరణ్, శ్రీధర్, .తొగుట సిఐ లతీఫ్, గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, సీఈఐఆర్ మానిటర్ మహిళ కానిస్టేబుల్ స్వప్న, ఐటీ సెల్ సిబ్బంది స్వామి, రాజిరెడ్డి, హరీష్, శ్రీకాంత్,రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, మరియు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలి

**మెదక్ అసెంబ్లీ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు భరత్ గౌడ్**

అక్షరవిజేత,పాపన్నపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యువత కోసం రూ.6 వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం పథకం అమలు ప్రారంభించిందని యువకులు ప్రతీఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మెదక్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కరచర్ల భరత్ గౌడ్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని అర్హులైన యువకులకు ప్రభుత్వం రూ.4 లక్షల వరకు ఆర్థిక సాయం చేయనుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన యువత ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. మార్చి 17వ తేదీ నుంచి ఏప్రిల్ 5 వరకు ఆన్లైన్లో దరఖాస్తులు ను ప్రభుత్వం ఆహ్వానిస్తుందని, ఈ సదావకాశాన్ని యువత వినియోగించుకోవాలన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల మంది నిరుద్యోగులు లబ్ధిపొందదానికి అవకాశం ఉందన్నారు. చిరు వ్యాపారాలు చేసుకునే వారికి ప్రభుత్వం ప్రత్యేకంగా రూ.50 వేల రుణాన్ని అందిస్తుందన్నారు.. వీరు ఒక్క రూపాయి కూడా తిరిగి కట్టాల్సిన పని లేదన్నారు. అలాంటి వ్యాపారులకు నూరుశాతం రాయితీతో రుణాలను మంజూరు చేయనుందని పేర్కొన్నారు. రూ.లక్ష లోపు యూనిట్లకు గతంలో 80 శాతం రాయితీ ఉండగా,ఇప్పుడు దానిని 90 శాతానికి పెంచారు. అంటే, రూ.లక్ష లోపు యూనిట్



కోసం లబ్ధిదారుడు కేవలం రూ.10 వేలు చెల్లిస్తే సరిపోతుందన్నారు. రూ.1-2 లక్షల లోపు ఖరీదు చేసే యూనిట్లకు రాయితీని 80 శాతానికి పెంచారని తెలిపారు. రూ.2-4 లక్షల యూనిట్లకు రాయితీ 70 శాతంగా నిర్ణయించిందన్నారు. స్వయం ఉపాధి పథకాల కోసం ఎదురు చూస్తున్న యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ పథకాన్ని తీసుకురావడం పట్ల యువత సంతోషంవ్యక్తం చేసిందని పేర్కొన్నారు. ప్రభుత్వం సబ్సిడీ వాటాను పెంచడంతో చాలా మందికి ఆర్థికంగా దోహదపడుతుందన్నారు. ఈ పథకం ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని, ప్రతి ఒక్కరు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని భరత్ గౌడ్ యువతకు విజ్ఞప్తి చేశారు.

# నష్టపరిహారాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

ప్రభుత్వం అందజేస్తున్న నష్టపరిహారాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు కొడంగల్ నియోజకవర్గం, దుద్యాల మండలం, హకీంపేట కు సంబంధించిన పట్టా భూమి కలిగిన రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సమ్మతి తెలిపిన రైతులకు తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ లతో కలిసి నష్ట పరిహార చెక్కులను జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ,పారిశ్రామిక పార్కులో భూములను కేటాయించిన రైతులకు ఒకే విడత లో నష్టపరిహార చెక్కులను అందజేయడం జరిగిందన్నారు. భూములు కోల్పోయిన రైతులు నష్టపరిహారం ద్వారా తమ కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. దుద్యాల మండలం, హకీంపేటలో పట్టా భూమి కలిగిన 32 మంది రైతులు 29 ఎకరాల భూమిని పారిశ్రామిక పార్క్ కు తమ భూములను కేటాయించేందుకు సమ్మతి తెలుపనైనది. పారిశ్రామిక పార్కు కు భూములను కేటాయించిన రైతులకు నష్టపరిహారం కింద 5,80,00,000 /-కోట్ల రూపాయల చెక్కులను అందజేయడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమం లో దుద్యాల మండలం తహసీల్దార్ కిషన్, జి సెక్షన్ సూపరింటెండెంట్ నాఫీస్ ఫాతిమా, టీ ఎస్ ఐ ఐ సి అసిస్టెంట్ మేనేజర్ అనురాధ, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ధారూర్ లో మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజ్

**రోడ్డుపై పారుతున్న మిషన్ భగీరథ నీళ్లు**
**ఇబ్బందులు పడుతున్న ప్రజలు**
**పట్టించుకోని మిషన్ భగీరథ అధికారులు**





అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

వికారాబాద్ జిల్లా ధరూర్ మండల కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ సమీపంలో మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ కావడం వలన నీళ్లు రోడ్డుపై పారుతుంది. ముందే వేసవికాలం కావడం వల్ల పలు గ్రామాలలో నీటి సమస్య ఉంది. ప్రతి నీటి బొట్టు ను ఒడిసిపట్టి ప్రజల దహార్తిని తీర్చాలనే సదుద్దేశంతో గత ప్రభుత్వం మిషన్ భగీరథ నీళ్లను ప్రజలకు అందించింది. ప్రస్తుతం మిషన్ భగీరథ అధికారులు తమకేమీ పట్టదు అన్నట్లు వ్యవహరిస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ తో నీళ్లు రోడ్డుపై పారడంతో ధారూర్ మండల కేంద్రం నుండి అవుస్ పల్లి వైపు వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీ మరమ్మత్తులు చేయకుండా మిషన్ భగీరథ అధికారులు వ్యవహరించడం విడ్డూరంగా ఉందని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ప్రజా ప్రతినిధులు, అధికారులు చొరవ తీసుకొని లీకైన మిషన్ భగీరథ పైప్ లైన్ ను బాగు చేసి ప్రజలకు కలిగే ఇబ్బందులను తొలగించాలని అటువైపు ధరూర్ మండల కేంద్రంలోని ప్రజలతోపాటు ఆయా గ్రామాల ప్రజలు కోరుచున్నారు.

# సెర్ప్ సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు కట్టుదిటమైన చర్యలు తీసుకోవాలి

## రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్



**అక్షర విజేత సిద్ధిపేట**

గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి, సెర్ప్ కార్యక్రమాల పై సెర్ప్ సీఈఓ డి. దివ్య తో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరిఅదనపు కలెక్టర్లు గరీమ అగ్రవాల్,అబ్దుల్ హమీద్ ల తో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు.రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి మాట్లాడుతూ యాసంగి మార్కెటింగ్ సీజన్ లో సెర్ప్ ద్వారా ఏర్పాటు చేయబోయే ఐకేపి కొనుగోలు కేంద్రాల సంఖ్య గణనీయంగా పెంచాలని రాష్ట్ర ముఖ్య మంత్రి నిర్ణయించారని తెలిపారు. ప్రస్తుతం 33 శాతం ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఈ సీజన్ నుంచి 50 శాతానికి పెంచేలా ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. జిల్లాలలో ఇతర శాఖల ద్వారా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలు చేయలేని పక్షంలో ఆ కేంద్రాలను ఐకేపి లకు బదిలీ చేయాలని, అదనపు వరి ధాన్యం దిగుబడి నేపథ్యంలో నూతన కేంద్రాల ఏర్పాటు సైతం స్వశక్తి మహిళా సంఘాలచే ప్రారంభించాలని కలెక్టర్ లకు తెలిపారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తేమ శాతం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు,వేయింగ్ యంత్రాలు,ఇతర సామాగ్రి అందించాల ని అన్నారు.నూతనంగా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ అందించాల ని అన్నారు.

కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసినందుకు పౌరసరఫరాల శాఖ నుంచి రావాల్సిన కమీషన్ మహిళా సంఘాలకు అందడం లేదని దీని పై జిల్లా స్థాయిలో కలెక్టర్లు సమీక్ష నిర్వహించి పెండింగ్ కమీషన్ చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని, గన్ని బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ చేపట్టాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలచే రైస్ మిల్లుల ఏర్పాటు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. పౌర సరఫరాల శాఖ, సెర్ప్ సమన్వయంతో భారత ఆహార సంస్థకు బియ్యం సరఫరా చేసే దిశగా కార్యాచరణ తయారు చేసుకోవాలని అన్నారు.దివ్యాంగులకు యూ.డి.ఐ.డి. కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి దివ్యాంగులకు నిర్ధారణ పరీక్షల నిర్వహణ కోసం స్లాట్ బుకింగ్ ప్రక్రియ ప్రారంభించాల ని అన్నారు.నిర్ధారణ క్యాంపుల నిర్వహణ కోసం ఆసుపత్రిలో అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ లకు సూచించారు. దివ్యాంగులకు ప్రభుత్వ కార్యాలయాల్లో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, అవసరమైన నిధులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు.కుటుంబంలో వృద్ధాప్య పింఛన్ పొందుతున్న వృద్ధులు ఎవరైనా మరణిస్తే, వారి జీవిత భాగస్వామికి అర్హత ఉంటే వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని కలెక్టర్ లకు సూచించారు. డిఆర్డిఓ, ఎంపిడిఓ, పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ కమీషనర్లతో సమావేశం నిర్వహించి ఇటువంటి కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.3 నెలలు ఫించన్ తీసుకోని లబ్దిదారులు వలస వెళ్లినట్లు సిస్టమ్ నమోదు చేస్తుందని అన్నారు. వలస వెళ్లినట్లు నమోదు అయిన వివరాలను అధికారులు పరిశీలన చేసుకొని పెన్షన్ తీసుకోక పోవడానికి గల కారణాలు తెలుసుకోవాలని, లబ్దిదారులు మరణిస్తే వివరాలను అప్ డేట్ చేయాలని అన్నారు.ప్రతి ప్రభుత్వ పాఠశాలను స్వశక్తి మహిళా సంఘాలతో ట్యాగింగ్ చేసి స్కూల్ యూనిఫాం కుట్టు ప్రక్రియ సకాలంలో జరిగేలా చూడాలని అన్నారు.

స్కూల్ యూనిఫాం కుట్టు పనులకు సంబంధించి అవసరమైన కటింగ్ మిషన్,ఇతరపరికరాలు సిద్ధం చేసుకోవాలని,మహిళా సంఘాల ద్వారా కుట్టు పనులు వేగవంతం అయ్యేలా చూడాలని,జూన్ నెల వరకు ఈ పనులు పూర్తి కావాలని అన్నారు.స్కూల్ యూనిఫామ్ కుట్టు పనులకు సంబంధించి కూలీ క్రింద 50 రూపాయలు మాత్రమే వచ్చినట్లు మహిళా సంఘాల సభ్యులు చెబుతున్నారని,దీనిని క్షేత్రస్థాయిలో కలెక్టర్లు పరిశీలన చేసి పెండింగ్ చెల్లింపులకు సంబంధించిన బిల్లులు సమర్పించేలా చూడాలని, ప్రభుత్వానికి సమర్పించిన ప్రతి బిల్లు చెల్లింపు పూర్తవుతుందని అన్నారు.

స్వశక్తి మహిళ సంఘాల ద్వారా సృష్టించబడిన స్టిచ్చింగ్ సెంటర్ లు పూర్తి స్థాయిలో వినియోగించేలా ప్రణాళికలు తయారుచేయాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలుఅంగన్వాడీ కేంద్రాలకు యూనిఫామ్ కుట్టిన తర్వాత ప్రైవేట్ గా కూడా కుట్టు పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని, ముందుగా జిల్లా స్థాయిలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు అనువైన భూములు గుర్తించాలని అధికారులకు సూచించారు.అసెంబ్లీ నియోజక వర్గాలు,మండల కేంద్రాల స్థాయిలలో కూడా పెట్రోల్ బంకుల ఏర్పాటుకు కార్యాచరణ ఉంటుందని ఆయన అధికారులకు తెలిపారు.

మహిళలచే చేపట్టే పెట్రోల్ బంక్ లలో ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ స్టేషన్,పిల్లలు ఆడుకునేందుకు ఆట స్థలం,క్యాంటీన్, చిన్న హోటల్ ఏర్పాటు చేసేందుకు వీలుగా ఉండాలని అన్నారు. మహిళా శక్తి మాల్స్ ఏర్పాటు కూడా అవకాశాలు కల్పించాలని అన్నారు. జిల్లా సమాఖ్య భవన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ కింద షాప్స్ ఏర్పాటుకు ప్రతి జిల్లాకు లక్ష్యాలు నిర్దేశించడం జరిగిందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ లలో ప్రజలకు అవసరమైన సామాగ్రి అందుబాటులో ఉండాలని, బజార్ ఎల్లప్పుడూ ప్రజలతో కిటకిటలాడేలా ఏర్పాటు చేయాలని అన్నారు.

జిల్లాలలో వివిధ సమయాలలో నిర్వహించిన తనిఖీలలో అవకతవకలు గమనించి లైసెన్స్ రద్దు చేసిన పెట్రోల్ బంక్ లను మహిళా సంఘాలకు కేటాయించాలని అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు ప్రమాద బీమా, సాధారణ బీమా పథకం ప్రభుత్వం అమలు చేస్తుందని, మరణించిన మహిళా సంఘాల సభ్యుల సరైన డాక్యుమెంట్ లను పరిశీలించి సరైన లబ్ధిదారులకు ఈ సహాయం అందేలా చూడాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి జిల్లాలో ఎంతమంది మహిళా సంఘాల సభ్యులు మరణించారు, వారిలో ఎంత మందికి ప్రమాద బీమా, సాధారణ భీమా అమలు అవుతుంది పరిశీలించి సంబంధిత లబ్ధిదారులకు సహాయం అందజేయాలని అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, జిల్లా పౌరసరపరాల అధికారి తనూజ, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ ప్రవీణ్, జిల్లా వ్యవసాయ అధికారి రాధిక,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.




# దళిత సంఘాల నాయకులతో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ సమీక్ష సమావేశం



**అక్షర విజేత సిద్ధిపేట**

గురువారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని

సమావేశ మందిరంలో వచ్చే నేల ఏప్రిల్- 5 వ తేదీన బాబు జగ్జీవన్ రావు మరియు ఏప్రిల్- 14 వ తేదీన డా.బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వర్తించే కార్యక్రమాలపై జిల్లాలోని వివిధ దళిత సంఘాల నాయకులతో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ. భరత జాతికి ఎనలేని సేవలు అందించిన బాబు జగ్జీవన్ రావు మరియు డా" బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల లను జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరపాలని తెలిపారు.

ఈ ఉత్సవాల కోసం రాష్ట్ర ప్రభుత్వం నుండి ఒక్కో జయంతికి లక్ష రూపాయల గ్రాంట్ ను మంజూరు చేయడం జరిగిందని జిల్లా కేంద్రంలోనే సభలు నిర్వహించి అక్కడికే జిల్లా ప్రముఖులను అందర్నీ ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాల్లో తప్పనిసరిగా ఈ జయంతి వేడుకలను జరపాలని అధికారులకు తెలిపారు.ఈ మహోన్న తమైన వ్యక్తుల జయంతి ఉత్సవాలలో కులాల అతీతంగా ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలన్నారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘాల పాత్ర అత్యంత ముఖ్యమైనవి. ఇలాంటి గొప్పవ్యక్తుల జీవితాలను ప్రతి ఒక్కరికీ తెలిసేలాకార్యక్రమాలు నిర్వహించి విజయవంతం చేసేందుకు అందరూ సహకరించా లని పిలుపునిచ్చారు.

దళిత సంఘాల నాయకుల సూచనల మేరకు జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రావ్, డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలను శుద్ధిచేసి ఆ ప్రాంతంలో మున్సిపల్ కమిషనర్ శు భ్రపరిచే బాధ్యతలను తీసుకుంటారని తెలిపారు. మహనీయుల చరిత్రలను నేటి తరం యువతకు తెలిపేలాగా ఉత్సవాలు నిర్వహించేలా చేయడం మనందరి బాధ్యత అని తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా ఎస్సీసంక్షేమ శాఖ అధికారి యం డి.హమీద్,వివిధ దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని సందర్శించిన ఏర్గట్ల పాఠశాల విద్యార్థులు




**అక్షరవిజేత, ఏర్గట్ల :**

పీఎంశ్రీ పథకంలో భాగంగా జగిత్యాల జిల్లాలోని పొలాస లో ఉన్న ప్రొపెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని ఏర్గట్ల ఉన్నత పాఠశాల విద్యార్థులు సందర్శించారు. వ్యవసాయంలోని కొత్త మెలకువలను, కొత్త వంగడాల నైపుణ్యతను అక్కడి ప్రొఫెసర్లను అడిగి తెలుసుకున్నారు. విశ్వవిద్యాలయం ఆవరణలో ఉన్న వివిధ పంటలను విద్యార్థులు సందర్శించారు. అక్కడి అధికారులు విద్యార్థులకు మూడు కాలాలలో వచ్చే పంటల గూర్చి వాటి సంరక్షణ గూర్చి విద్యార్థులకు చక్కగా వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కొమరగిరి కృష్ణాచారి మాట్లాడుతూ ఇలాంటి క్షేత్ర పర్యటన వల్ల విద్యార్థులు వ్యవసాయం పట్ల మక్కువ పెంచుకుంటారని, వ్యవసాయ ప్రయోజ నాలు తెలుసుకుంటారని తెలిపారు. ఈ క్షేత్ర పర్యటనలో పాఠశాల ఉపాధ్యాయులు మునీరు ద్దీన్, ప్రసాద్, విజయ్, గంగాధర్, ఎస్. శ్రీనివాస్, ప్రవీణ్ శర్మ, కె.శ్రీనివాస్, ట్వింకిల్, గంగా మోహన్, నరేష్, సబిత, జ్యోతి ,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ నాగరాణి పాల్గొన్నారు.



# ఉపాధి పనులను పరిశీలించిన ఎంపీడీవో



**అక్షర విజేత, మోర్తాడ్ :**

మోర్తాడ్ మండలం లోని శెట్ పల్లీ గ్రామంలో గురువారం ఉపాధి హామీ పనులను మోర్తాడ్ ఎంపీడీవో తిరుమల దేవి పరిశీలించారు. ఊర చెరువులో జరుగుతున్న పని దగ్గరికి వెళ్లి కూలీలతో పని విషయాలు అడిగి తెలుసుకున్నారు. జాబ్ కార్డ్ కలిగిన ప్రతికూలీల సంఖ్య పెంచాలని సూచించారు. జాబ్ కార్డ్ కలిగిన ప్రతి ఒక్కరికి పనిని తప్పనిసరిగా కల్పించాలని ఆదేశించారు. వేసవి కాలం కాబట్టి తప్పనిసరిగా మంచినీరు సదుపాయం కల్పించాలని అన్నారు అనంతరం మాస్టర్ పట్టికను పరిశీలించారు. అనంతరం అక్కడినుండి చెరువు పక్కనున్న నర్సరీకి వెళ్లి నర్సరీ నిర్వహణ పనులను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, ఉపాధి హామీ క్షేత్ర సహాయకుడు చంద్రమోహన్, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి

## -తల్లి తండ్రులను కోరిన ఉపాధ్యాయులు.



**అక్షర విజేత,ఏర్గట్ల :**

కొత్త విద్యా సంవత్సరానికి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడమే లక్ష్యంగా ఈరోజు పి ఆర్ టి యు మండల అధ్యక్షులు కృష్ణ ప్రసాద్ తో పాటు ఉపాధ్యాయులు బట్టాపూర్ గ్రామంలో బట్టాపూర్ పాఠశాలను మరియు, బట్టాపూర్ తండాలో ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులను కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే విద్యా సంవత్సరంలో ఎవరైనా బడిలో చేరబోయే పిల్లలని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమం లో జెడ్ పి హెచ్.ఎస్ తడపాకల్ పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు సుధాకర్ ఉపాధ్యాయులు నవీన్, భూపతి పి ఆర్ టి యు మండల అధ్యక్షులు కృష్ణ ప్రసాద్ పాల్గొనడం జరిగింది.



## చిన్నారుల చిరు సాయానికి ప్రశంసాపత్రాలు !



అక్షరవిజేత మామడ:

గతనెల లెప్రా సొసైటీకి కుష్ఠు నివారణ కోసం చిన్నారులు సహృదయంతో ముందుకు వచ్చి కుష్ఠు వ్యాధిగ్రస్తులకు ఆపన్న హస్తం అందించారు.పొన్కల్ గ్రామం లో శ్రీ సాయి అప్పర్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులు చేయిచేయి కలిపి తల్లిదండ్రుల సహాయం మరియు స్కూల్ టీచర్ల సహకారంతో విరాళాలు సేకరించి కుష్టువ్యాధి,అంగవైకల్యం నివారణకు ఇరవై రెండువేల రెండు వందలు లెప్రాసొసైటీకి అందజేయడం జరిగినది.ఇందుకు గాను లెప్రా సొసైటీ వారు చిన్నారుల పెద్దమనసు తో చేసిన చిరు సాయానికి మురిసి గురువారం రోజున చిట్టి చేతులకు ప్రశంసా పత్రాలను అందించారు.ఈ అభినందన కార్యక్రమం లో పాఠశాల

ప్రధానోపాధ్యాయులు సిలివేరి అశోక్ చేతుల మీదుగా పత్రాలను అందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉప ప్రధానోపాధ్యాయులు తాళ్లపెల్లి శేఖర్, సిబ్బంది మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# కళాకారులకు ప్రభుత్వాలు అండగా ఉండాలి

అక్షర విజేత: చిగురుమామిడి:

ప్రపంచ రంగస్థల నాటక దినోత్సవం సందర్భంగా చిగురుమామిడి మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తా వద్ద తెలంగాణ రంగస్థల సాంస్కృతిక కళాకారుల అసోసియేషన్ మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్ ఆధ్వర్యంలో నాటక దినోత్సవన్నీ నిర్వహించారు

ఈ సందర్భంగా సరస్వతీదేవి చిత్రపటానికి పూలమాలలు వేసి మిఠాయిలు పంచుకున్నారు.మండల అధ్యక్షుడు రాజ్ కుమార్ మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలను ఇతిహాసాలను మంచి చెడులను వేషధారణతోని పద్య, గద్యలతో కళ్ళకు కట్టినట్టు చూపుతూ ప్రజలను మంచి మార్గంలో జీవన మనుగడలో ముందు ఉంచడమే కాకుండా తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో ముఖ్య భూమిక పోషించిన ఈ కళాకారులను ప్రభుత్వం అన్ని రకాల సహాయ సహకారాలు చేస్తూ వారికి కావలసిన మేకప్ సామాగ్రి, వాయిద్య పరికరాలు, సౌండ్ సిస్టంను అందిస్తూ 50 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్క కళాకారునికి 5000 రూపాయల పింఛన్ ను మంజూరు చేయాలని ప్రతి మండల కేంద్రంలో కమిటీ హాల్ ను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతు తద్వారా కళాకారులు మరెన్నో సంస్కృతిక కార్యక్రమాలు, నాటకాలు ప్రజల్లోకి తీసుకెళ్తూ మంచి సమాజ మనగాడకై ముందుంటారని తెలిపారు

ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి చందబోయిన పరశురాములు, మండల ప్రధాన కార్యదర్శి రాధారపు సంపత్, కోశాధికారి బింగి లక్ష్మీనారాయణ, సంయుక్త కార్యదర్శి కుతాడి కొమురయ్య, ప్రచార కార్యదర్శి మల్లం శ్రీనివాస్, మండల



కమిటీ సభ్యులు పెనుకుల తిరుపతి, మోర వెంకటమల్లు, మల్లం బాలయ్య, గందె రాములు, నిలుగొండ కిషన్, చొప్పదండి సుధాకర్, మల్లం నరసయ్య, కనపర్తి బ్రహ్మానందచారి, అనువోజు బాలకృష్ణమాచారి, రాములు, లచ్చయ్య, శ్రీనివాస్, రాజయ్య, తిరుపతిలు పాల్గొన్నారు

## మంత్రివర్గ విస్తరణలో ముదిరాజులకు అవకాశం ఇవ్వాలి

### వికారాబాద్ జిల్లా నాయకులు అశోక్ ముదిరాజ్

అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి



తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో ముదిరాజులకు అవకాశం ఇవ్వాలని వికారాబాద్ జిల్లా నాయకులు అశోక్ ముదిరాజ్ అన్నారు. గురువారం అశోక్ ముదిరాజ్ అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధితో మాట్లాడుతూ, తెలంగాణ బీసీలలో రాష్ట్రంలో అధిక సంఖ్యలో ఉన్న ముదిరాజులకు మంత్రివర్గ విస్తరణలో అవకాశం ఇవ్వాలని అన్నారు. ఏ ప్రభుత్వం అధికారంలోకి రావాలన్న ముదిరాజుల ఓట్లు కీలకమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ముదిరాజుల ఓట్లు కీలకమని, మంత్రివర్గ విస్తరణలో ముదిరాజులకు చోటు కల్పించాలని అన్నారు.

# గజ్వేల్ ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో కాయకల్ప పీర్ అసెస్మెంట్

- అసెస్మెంట్ నిర్వహించిన గోల్కొండ ప్రభుత్వ దావకాన వైద్యులు





అక్షర విజేత గజ్వేల్:

గజ్వేల్ పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో గురువారం కాయకల్ప పీర్ అసెస్మెంట్ నిర్వహించారు. హైదరాబాద్ గోల్కొండ ప్రభుత్వ దవాఖాన వైద్యులు డాక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాయకల్ప బృందం గజ్వేల్ దవాఖానను పరీక్షించారు. దవాఖానలోని వివిధ వార్డులు ఆపరేషన్ థియేటర్, లేబర్ రూమ్, స్వచ్ఛత నిర్వహణ, వేస్ట్ మేనేజ్మెంట్ తదితర అంశాలలో దవాఖాలను క్షుణ్ణంగా పరిశీలించి గ్రేడింగ్ చేశారు. నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించనున్నారు. కార్యక్రమంలో గజ్వేల్ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ అన్నపూర్ణ పీడియాట్రిక్ రాము, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. కాగా ఇప్పటికే కాయకల్ప అవార్డుకు గజ్వేల్ ప్రభుత్వాసుపత్రి రెండుసార్లు ఎంపికైంది.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న మండల అధికారులు



అక్షర విజేత, ఏర్గట్ల :

మండల కేంద్రంలోని ఏర్గట్ల మజీద్ లో రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మండలప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.రంజాన్ సందర్భంగా అధికారికంగా ఇచ్చిన ఈ ఇఫ్తార్ విందులో మండల ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఎస్ బీ ఐ బ్యాంక్ మేనేజర్ ఖరీముల్లా, పంచాయతీ కార్యదర్శి జాకీర్,ఐ కె పి సిబ్బంది, ముస్లిం సోదరులు మునీర్, మన్నాన్, రషీద్, సలీమ్, మహబూబ్, గఫూం పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావుకు మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ నాయకుల డిమాండ్

**నియోజకవర్గం ఏర్పడ్డ నుండి ఇప్పటివరకు మంత్రి వర్గంలో చోటు దక్కని జుక్కల్**

**ఈసారైనా మంత్రివర్గ విస్తరణలో చోటు దక్కుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్న ప్రజలు**

అక్షర విజేత బిచ్కుంద

కామారెడ్డి జిల్లాలో మారుమూల ప్రాంతంలో ఉన్న జుక్కల్ నియోజకవర్గానికి ఇప్పటివరకు మంత్రి పదవి అందని ద్రాక్ష గానే ఉండిపోయింది. ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన ఈ నియోజకవర్గం నుండి గెలిచిన వారికి పరిగణలోకి తీసుకోవడం లేదు. 1957 లో ఏర్పడిన జుక్కల్ నియోజకవర్గం 1978 వరకు జనరల్ నియోజకవర్గంగాను, ఆ తర్వాత నుండి ఇప్పటివరకు షెడ్యూల్డ్ కులాలకు (ఎస్సీ) రిజర్వుడు నియోజకవర్గంగా ఉంది. జిక్కల్ నియోజకవర్గం ఏర్పడ్డ నుండి ఇప్పటివరకు 15 సాలరు ఎన్నికలు జరిగినా.. ఒక్కసారి కూడా మంత్రి పదవి లభించలేదు. ప్రస్తుత శాసనసభ్యులు తోట లక్ష్మీ కాంతారావుకు మంత్రివర్గ విస్తరణలో చోటు కల్పించాలని జుక్కల్ కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతం జుక్కల్ నియోజకవర్గం. ఈ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న వారికి మంత్రి పదవి ఇస్తే అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ నాయకులు,ప్రజలు ఆశాభాహం





వ్యక్తం చేస్తున్నారు. జుక్కల్ నియోజకవర్గంలోని అన్ని మండలాలలో కాంగ్రెస్ నాయకులు ప్రజలు శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతరావుకు మంత్రి పదవి ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాహుల్ గాంధీకి, అధ్యక్షులు మల్లికార్జున్ కార్గేకి కోరుతున్నారు. వెనుకబడిన జుక్కల్ కు మంత్రి పదవి దక్కితే అన్ని రంగాల అభివృద్ధిలో ముందంజలోకి దూసుకుపోతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నాగ్నాథ్, మాజీ పుల్కల్ సొసైటీ చైర్మన్ వెంకట్ రెడ్డి, గుండె కల్లూరు రాజు పటేల్, సీమ గంగారాం సార్, సొసైటీ డైరెక్టర్ సాయి అశోక్, శంకర్ పటేల్ కాంగ్రెస్ నాయకులకు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్ వెంటనే రాజీనామా చెయ్యాలి

అక్షర విజేత నందిపేట్ :

ఈరోజు నందిపేట్ మండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారులపై తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పై ఆరోపణలు చేసి సమాజంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ ఉద్యమ కీర్తి ప్రతిష్టల్ని బంగం కలిగేలా మాట్లాడిన కేంద్ర మంత్రి బండి సంజయ్ పై చర్య తీసుకోవాలని నందిపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నందిపేట్ మండల పార్టీ అధ్యక్షుడు మచ్చర్ల సాగర్ జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ డైరెక్టర్ లవెల్మల్ రాజన్న సీనియర్ నాయకులు బాలగంగాధర్ కొత్తూరు సర్పంచ్ బాబు రాజ్ శ్రీనివాస్ దారం సురేష్ ఎర్రటి మోహన్ బాబు సాయి ప్రవీణ్ వార్డు మెంబర్లు నాని సాయిలు దాబా గంగాధర్ రాజశేఖర్ అశోక్ జూల రవి రైతుఫారం బుజ్జి గడ్డం సాగర్ తేజ సాయిరెడ్డి ముత్యం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల మంజూరుకు చర్యలు తీసుకోవాలి

**అదనపు కలెక్టర్‌కి వినతిపత్రం**

**అందజేసిన ఏబీవీపీ నాయకులు**

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

నిజామాబాద్ జిల్లాలో తెలంగాణ యూనివర్సిటీ కి సంబంధించి ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలను మంజూరు చేసే విధంగా చూడాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఇందూరు శాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఇందూరు విభాగ కన్వీనర్ కైరి శశిధర్ మాట్లాడుతూ ఇక్కడ చదువుకుంటున్న నిర్మల్ , ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలకు సంబంధించిన పేద, మధ్యతరగతి విద్యార్థులు పెద్ద చదువులు చదవాలంటే పట్టణానికి వెళ్లడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే చాలామంది విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలను నిజామాబాద్ జిల్లాకి తెలంగాణ యూనివర్సిటీ పరిధిలో వచ్చేటట్టు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో



తెలంగాణ రాష్ట్రం పేరు మీద ఉన్న తెలంగాణ యూనివర్సిటీ కి కూడా ఒక ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల కచ్చితంగా ఇవ్వాలని పేద విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో విభాగ్ సోషల్ మీడియా కన్వీనర్ సునీల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నరేందర్, కంటేశ్వర్ జోనల్ ఇంచార్జ్ దుర్గా దాస్, ఇంద్రసేన,వేణు, శశి వర్ధన్, అభినవ్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# రెండు లక్షల రుణమాఫీ అమలుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలి




## ఏప్రిల్ 8న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాలు

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మూడవ మహాసభలు విజయవంతంగా పూర్తయ్యాయని నిజామాబాదులో రాష్ట్ర మహాసభలు నిర్వహించడం అభినందనీయమని రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు భాగం హేమంతరావు, రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ, మాజీ శాసనసభ్యులు ఉజ్జయిని యాదగిరిరావు లు అన్నారు. ఈ సందర్భంగా 109 మందితో రాష్ట్ర కమిటీ ఏర్పాటు అయింది. అధ్యక్షా ప్రధాన కార్యదర్శి తో పాటు 21 మంది రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ గా ఎన్నుకోబడ్డారు. అధ్యక్షులుగా భాగం హేమంత రావు, ప్రధాన కార్యదర్శిగా పశ్యపద్మ ఎన్నికయ్యారు. రాష్ట్ర పాలకులు ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేయటానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్ కార్యాలయాల ముందు ఏప్రిల్ 8వ తారీఖున ధర్నాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. మూడవరోజు మహాసభలను ఉద్దేశించి రాష్ట్ర అధ్యక్షులు భాగం హేమంతరావు, ప్రధాన కార్యదర్శి పశపద్మ లు మాట్లాడుతూ నిజామాబాదులో రాష్ట్ర రైతు సంఘం మూడవ మహాసభలు గొప్పగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇలాంటి మహాసభల వల్ల రైతు సమస్యలు చర్చించడంతోపాటు సమస్యల పరిష్కారానికి కృషి జరుగుతుందన్నారు. రైతులు అభివృద్ధి చెందాలంటే, రైతు శాస్త్ర సాంకేతికతను ఉపయోగించుకొని వ్యవసాయం చేస్తే అభివృద్ధి సాధ్యమవుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యదర్శి సుధాకర్, ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి వై ఓమయ్య, ఏ ఐ ఎస్ ఎఫ్ రఘు రాం, వివిధ జిల్లాల నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీకి చిక్కిన విద్యుత్ ఏఈ

**అక్షర విజేత, దుండిగల్**



మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం వినియోగదారుడి నుంచి రూ.30 వేలు లంచం తీసుకుంటు దుండిగల్ మున్సిపాలిటీలోని డి.పోచంపల్లి ఎలక్ట్రిక్ ఏఈ సురేందర్ రెడ్డి ఏసీబీ అధికారులకు పట్టుపడ్డాడు. ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ దాడులు నిర్వహించారు. ప్రగతినగర్ కు చెందిన ప్రసాద్ అనే వ్యక్తి తన గృహసముదాయ 11%ఖఎ% విద్యుత్ లైన్ను మార్చడానికి, ఫిర్యాదుదారుడి భవనానికి కేబుల్ వేయడానికి లంచం తీసుకుంటుండగా పట్టుకున్నట్లు డీఎస్పీ తెలిపారు.

# చౌకధరల దుకాణం తనిఖీ చేసిన తహసీల్దార్.



**అక్షరవిజేత మామడ:**

మండల కేంద్రానికి ఇటీవల బదిలీ పై వచ్చి బాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్ ఏప్రిల్ మాసం నుండి ప్రభుత్వం రేషన్ లబ్ధిదారులకు సన్న బియ్యం అందించడానికి సమాయత్తం అవుతున్న నేపథ్యం లో మండల కేంద్రం లోని రేషన్ షాపు లో తనిఖీ నిర్వహించి గతనెల సరుకు నిల్వలు పరిశీలించి కార్డుదారుల వివరాలు, యూనిట్లు తదితర అంశాలు సంబధిత రేషన్ డీలర్ రామగౌడ్ ను అడిగి తెలుసుకొని,రోజు రోజుకీ పెరుగుతున్న ఎండల తీవ్రత దృష్ట్యా చౌకధరల దుకాణాలకు వచ్చే లబ్ధిదారులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించి రేషన్ డీలర్లకు పలు సూచనలు చేశారు.ఆయన వెంట నాయబ్ తహశీల్దార్ సంతోష్ వున్నారు. తదనంతరం కార్యాలయంలో మీసేవ నిర్వాహకులతో సమావేశం నిర్వహించి తగు సూచనలు అందజేశారు.ఈ ఈ సమావేశంలో పాల్గొన్న మీ సేవ నిర్వాహకులు కాల్వ అశోక్, సుధాకర్,సురేష్,నరేష్ శ్రీకాంత్ తదితరులు తహశీల్దార్ ను సన్మానించి సత్కరించారు.




# ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం తిప్పని కృష్ణమూర్తి పదవి విరమణ





**అక్షర విజేత ,గణపురం:**

గణపురం మండల కేంద్రంలోని ధర్మరావుపేటలో ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తూ పదవీ విరమణ పొందిన తిప్పని కృష్ణమూర్తి గౌడ్ పదవి విరమణ వేడుకలు మండల కేంద్రంలోని నలంద ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంఈఓ ఊరుగొండ ఉప్పలయ్య మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనదని ఆ వృత్తికి వన్నెతెచ్చిన వ్యక్తిగా కృష్ణమూర్తి నిలుస్తారని అన్నారు. ఇంతకాలం కష్టపడి పనిచేసిన ఆయన పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఆకాక్షించారు. సమావేశం అనంతరం వివిధ ఉపాధ్యాయ, సంఘాల నేతలు, రాజకీయ పార్టీల నాయకులు, ఉపాధ్యాయులు గ్రామ ప్రముఖులు కృష్ణమూర్తి గౌడ్ ను శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. పదవి విరమణ కార్యక్రమంలో బాలాజీ రవి సభా కార్యక్రమాలు నిర్వహించగా భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్, డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రమణారెడ్డి ప్రధాన కార్యదర్శి తిరుపతి ప్రాథమిక పాఠశాలగణపురంప్రధానోపాధ్యాయులు దూలం కుమార్ స్వామి, రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బోనాల రాజమౌళి, రిటైర్డ్ డాక్టర్ శ్యాంసుందర్, మాజీ ఎంపిటిసి మోటపోతుల శివశంకర్ గౌడ్ ,డి టీఎఫ్ బాధ్యులు వీరయ్య, జెడ్పిహెచ్ఎస్ జంగేడు పీజీహెచ్ఎం అశోక్ , మామిండ్ల మల్లికార్జున గౌడ్, ఇమ్మడి వెంకన్న, కుటుంబ సభ్యులు బంధుమిత్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సీపీని కలిసిన జిల్లా ఫారెస్ట్ అధికారి వికాస్ మీనా




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ను పోలీసు కమిషనర్ కార్యాలయంలో గురువారం జిల్లా ఫారెస్ట్ అధికారి వికాస్ మీనా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా వికాస్ మీనా పూల మొక్కను పోలీసు కమిషనర్ కు అందజేశారు.

# ఫ్రోబెల్ మోడల్ హైస్కూల్లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు







**అక్షర విజేత, గణపురం:**

గణపురంమండల కేంద్రంలోని ఫ్రోబెల్ మోడల్ హై స్కూల్లో ఘనంగాగ్రాడ్యుయేషన్ డే, ఓపెన్ హౌస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నర్సరీ,ఎల్ కేజీ, యూకేజీ, విద్యార్థిని,విద్యార్థులకు ఓపెన్ హౌస్ ప్రోగ్రాం అకాడమీ లో బోధించిన పాఠ్యాంశాలు చార్ట్స్ డెమో ప్రదర్శనలు వివిధకృత్యాలు రైమ్స్ తల్లిదండ్రులు వారి పిల్లలు స్వయంగా చాట్ లోని ప్రయోజనాలు అడిగి తెలుసుకున్నారు.విద్యా విధానంలో విద్యార్థులకు టీచర్స్ ట్రైనింగ్ పిల్లల విద్యా కౌశలాలు మెరుగుపరచడానికి ప్రైమరీ టీచర్స్ తల్లిదండ్రుల సమక్షంలో అడిగి తెలుసుకున్నారు. తల్లిదండ్రులు పిల్లలమెరుగైన విద్యాభ్యాసం చాలా బాగున్నాయని ఈ సందర్భంగా ఆనందం వ్యక్తం చేశారు. ప్రైమరీ టీచర్ సహాయంతో యజమాన్యం కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు ఎల్ కేజి యూకేజీ కిన్డర్ గార్డెన్ విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. అనంతరం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించడం తద్వారా విద్యార్థిని విద్యార్థులకు ప్రశంసా పత్రాలు డిగ్రీలు మెడల్స్ ప్రధానం చేశారు. పాఠశాల ప్రీపెయిడ్ టీచర్స్ పేరెంట్స్ ని సాధారణంగా ఆహ్వానించారు.పాఠశాల ప్రిన్సిపాల్ ల్యాదల్ల కృష్ణ గౌడ్ మాట్లాడుతూ పిల్లలకు మొబైల్ ఫోన్ ఇవ్వడం వల్ల మానసికంగా శారీరకంగా కృంగిపోయి వ్యాధులు వస్తున్నాయని వాటినీ తల్లిదండ్రులు పిల్లలకు దూరంగా ఉంచాలనిగుర్తుచేశారు.ఈకార్యక్రమంలోల్యాదల్ల యాదగిరి గౌడ్ , పబ్బ శంకర్ గౌడ్,సుంకరి జగన్ రెడ్డి ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మామడ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన అశోక్ !

**అక్షరవిజేత మామడ:**

గురువారం రోజున టి. అశోక్ బాధ్యతలు తీసుకున్నారు.ఇది వరకు ఇక్కడ పనిచేసిన ఎస్సై సందీప్ బదిలీపై నిర్మల్ స్పెషల్ బ్రాంచ్ కి వెళ్లగా నిర్మల్ సిసిఎస్ ఎస్సై గా పని చేసిన టి. అశోక్ ఇక్కడకు బదిలీపై వచ్చారు. కాగా మాజీ సర్పంచ్ లు ఆయనను సన్మానించారు. ఇందులో మాజీ సర్పంచ్ లు భూమేశ్వర్, హన్మగౌడ్, గంగాధర్, శ్రీనివాస్ గౌడ్, గంగారాం నాయక్ ఉన్నారు.




# కురుమలు,గొల్లలు ఒకటి కాదు..

## చందుర్తి మండల కురుమ సంఘం అధ్యక్షులు ఏనుగుల శ్రీనివాస్



**అక్షర విజేత, చందుర్తి / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**

కురుమలు, గొల్లలు ఒకటి కాదని రెండు వేరువేరు కులాలని చందుర్తి మండల కురుమ సంఘం అధ్యక్షులు ఏనుగుల శ్రీనివాస్ అన్నారు. దీనిలో భాగంగా జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు ఏనుగుల కనుకయ్య ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంతో పాటు మండల కేంద్రాల్లో ఆయా మండల తహసిల్దార్ లకు గొల్ల కురుమ లను వేరువేరుగా చూడాలని వినతి పత్రం లను అందజేయడం జరుగుతుందని అన్నారు. ఇందులో భాగంగా గురువారం చందుర్తి మండల కురుమ సంఘం అధ్యక్షులు ఏనుగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో చందుర్తి తాసిల్దార్ శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం కురుమ సంఘం మండల అధ్యక్షులు ఏనుగుల శ్రీనివాస్ మాట్లాడుతూ కురుమ కులస్తులు మరియు గొల్లలు ( యాదవులు ) ఒకటి కాదని, రెండు కులాలను వేరువేరుగా పరిగణించాలని అన్నారు. సాధారణ వాడుక భాషలో కురుమ గొల్లలు అనే పదం వాడినా, ఇవి రెండు ఒకే కులం కాదని బీసీ సామాజిక వర్గంలో ఉన్నటువంటి వేరువేరు కులాల మాదిరిగానే గొల్ల కురుమలు కూడా వేరు వేరు అని, ఒకటి కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు మ్యాకల కొమురయ్య, ఏనుగుల కృష్ణ, ఏనుగుల శ్రీనివాస్, మ్యాకల పరుశరాములు, బోడపట్ల కుంటయ్య, ఏనుగుల పరుశురాములు, వర్షిత్ తదితరులు పాల్గొన్నారు.

# అధిక వడ్డీలు వసూలు చేస్తున్న వారిపై కేసు నమోదు




అక్షర విజేత బిచ్కుంద

కామారెడ్డి జిల్లా బిచ్కుంద లో అధిక వడ్డీలు వసూలు చేస్తున్న వారిపై కేసు నమోదు అయినట్లు ఎస్సై మోహన్ రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా బిచ్కుంద మండల కేంద్రానికి చెందిన 1).శ్రీరామ్ వీర్ కుమార్ తండ్రి బాలయ్య, 2).పడగల లక్ష్మణ్ తండ్రి వీరయ్య, 3).ఎన్నావార్ అశోక్ తండ్రి కిష్టయ్య అనువారు అధిక వడ్డీలకు ప్రామిసరీ నోటీస్ పైన లేదా రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ కుదువ పెట్టుకుని పేదవాళ్లకు డబ్బులు ఇస్తూ మోసం చేస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు వారి ఇండ్లలో సోదాలు చేసి వారి దగ్గర ఉన్న అధిక వడ్డీలకు ఇస్తున్న పేపర్లను స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా అధిక వడ్డీలకు పాల్పడితే కఠిన చర్యలు, తీసుకొని కేసులు నమోదు చేస్తామన్నారు.

# నగరంలో జై బాపు జై భీం జై సంవిధాన్ సన్నాహక సమావేశం



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :



నగరంలోని 47,48,49 డివిజన్ల కోఆర్డినేటర్ బొబ్బిలి రామకృష్ణ ఆధ్వర్యంలో జాతీయ కాంగ్రెస్ ఆదేశానుసారం రాష్ట్ర కాంగ్రెస్ చేపడుతున్న జై బాపు జై భీం జై సంవిధాన్ సన్నాహక సమావేశం నిర్వహించారు. గురువారం గంగపుత్ర సంఘము నాగేంద్ర మందిరం వద్ద నిర్వహించిన కార్యక్రమానికి తాహెర్ బిన్ హందాన్ ముఖ్యఅతిధిగా విచ్చేసి కార్యక్రమ సరళి గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి డీసీసీ జనరల్ సెక్రటరీ బింగి మధు, ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు వినయ్, మాజీ జెండా గుడి చైర్మన్ నాని,కరాటే రమేష్,రాజు ,పరమేశ్వర్,ఆకుల వెంకటేష్, ఆమ రాజు,ఆకుల మహేందర్,అరుణ్, శంకర్ ,బోటి వినోద్,సాయి కిరణ్,సయ్యాజీ,అమీర్,ఇమ్రాన్,ముదస్సిర్,సుదర్శన్,విక్కీమహేష్,ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# యువకుడి పై కత్తితో దాడి

అక్షర విజేత కృష్ణ

కృష్ణ మండలకేంద్రంలోని గుడేబల్లూర్ గ్రామ శివారు సత్యసాయి పంప్ హౌస్ సమీపంలో సర్వేనెంబర్ 119/ఈ మూడు ఎకరాలు పొలం వాకిటి అనురాధ మరో మూడు ఎకరాల పొలం బాగ్లిశంకర్ పేరుమీద ఉండగా వారిద్దరి మధ్య 9 గుంటలు పొలం వివాదంలో అట్టి వివాద 9 గంటల పొలం లో వాకిటి అనురాధ అత్త సమాధి ఉండగా వాటిని తొలగించాలని శంకర్ గొడవకు దిగగా అందులో అనురాధ కొడుకు అయిన వివేకానంద మీద శంకర్ కత్తితో దాడి చేయగా వివేకానంద మెడపై బలమైన రక్త గాయం కగా చికిత్సకోసం ప్రభుత్వం హాస్పిటల్ కు తరలించమని ఈ విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కృష్ణ పోలీస్ ఎస్ ఐ నవీద్ తెలిపారు

# శ్రీ సేవలాల్ జగదాంబ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో 5111/-లు శ్రీ గురు పీఠం గుడి నిర్మాణానికై విరాళం ! కమిటీ అధ్యక్షులు బాలునాయక్ !!

అక్షర విజేత ,శివంపేట.


TRANSACTION RECEIPT

Report Informations

| | |
|---|---|
| Status | Transfer Completed Successfully |
| Reference Number | 552968359 |
| From | SRI SEVALAL JAGADAMBA ALAYA COMMITTEE \| Current \| XXXXXXXXX06 |
| To | SREE GURU PEETHAM CHARITABLE TRUST \| XXXXXXXXX26 |
| Transferred Amount | INR 5,111.00 |
| Transfer Type | Within Bank |
| Purpose | Fund Transfer |
| Transaction Date and Time | 27 Mar 2025 3:34 PM |

శివంపేట మండలం గూడూరు గ్రామంలోని శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతన సాయిబాబా దత్తాత్రేయుడి గుడి నిర్మాణానికి తమ వంతు సహాయంగా శ్రీ సేవాలాల్ జగదాంబ ఆలయ కమిటీ శంకర్ తండా అధ్యక్షులు మాలోత్ బాలు నాయక్, ఉపాధ్యక్షులు జైల్ సింగ్, ప్రధాన కార్యదర్శి దశరథ్ కోశాధికారి బానోత్ విట్టల్ సహాధికారి పాతులోత్ రవి సహకారంతో 5111/- విరాళం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు హైకోర్టు సీనియర్ న్యాయవాది జిన్నారం పెద్ద గోని శివకుమార్ గౌడ్ శ్రీ సేవాలాల్ జగదంబ ఆలయ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు .

# వేములవాడ నియోజకవర్గ అభివృద్ధికి నిధుల కేటాయింపు చేయాలి

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



అక్షర విజేత, వేములవాడ / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :

వేములవాడ నియోజకవర్గంలో కొత్తగా ఏర్పడిన మండలాల్లో ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ శాసనసభలో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేములవాడ నియోజకవర్గంలో కొత్తగా ఏర్పడిన మండలాల్లో ఎమ్మార్వో, ఎంపీడీవో, పోలీస్ స్టేషన్, ఇతర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం అవసరం అని, ప్రజలకు ప్రభుత్వ సేవలు సమీపంలో అందుబాటులో ఉండేందుకు వీటికి నిధులు కేటాయించాలి అని కోరారు.

**వేములవాడలో పోలీస్ శాఖ బలోపేతానికి నిధులు కేటాయించాలి..**

వేములవాడ పట్టణంలో మోడల్ పోలీస్ స్టేషన్, డీఎస్పీ కార్యాలయ సముదాయం, ఇతర పోలీస్ స్టేషన్ల అధికారుల నివాస సముదాయాల నిర్మాణానికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని ఆది శ్రీనివాస్ సూచించారు. అంతేకాక, మహిళా భద్రతను పెంపొందించేందుకు వేములవాడ పట్టణంలో మహిళా పోలీస్ స్టేషన్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయడం అత్యవసరం అని అన్నారు. అలాగే వేములవాడ అర్బన్ మండలానికి పోలీస్ స్టేషన్ మంజూరు చేయాలని, రుద్రంగి మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

**రోడ్డు మౌలిక సదుపాయాల అభివృద్ధి..**

నియోజకవర్గంలో రోడ్డు విస్తరణ, మరమ్మతులు చేపట్టాలని సూచించిన ఆయన, మోహన్ రావు పేట నుండి ఈదుల లింగంపేట వరకు డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని, తండ్రియాల నుండి పసునూరు మీదుగా కొత్త రోడ్డు నిర్మించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలు అందించేందుకు రహదారుల అభివృద్ధికి తగిన నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నానని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.

# అధికారుల సమన్వయంతో మాదక ద్రవ్యాలను నిర్మూలించాలి

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా... జిల్లా స్థాయి నార్కో సమన్వయ సమావేశం హాజరైన జిల్లా ఎస్పీ మహేష్ బి గితే.**



అక్షర విజేత, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :

అన్ని శాఖల అధికారుల సమన్వయంతో మాదక ద్రవ్యాలను నిర్మూలించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని జిల్లా స్థాయి నార్కో సమన్వయ సమావేశాన్ని గురువారం కలెక్టర్, ఎస్పీ మహేష్ బి గితే సమక్షంలో ఆయా శాఖల ఉన్నతాధికారులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. జిల్లాలో గంజాయి అక్రమ రవాణా చేసినా, విక్రయించినా, సేవించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని, వీటికి అలవాటు పడితే ఆర్థికంగా, ఆరోగ్య పరంగా, అనేక ఇబ్బందులు తప్పవని సూచించారు. డ్రగ్స్ వినియోగం దుష్ప్రభావాల గురించి యువతకు పరిజ్ఞానం కల్పించేందుకు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియాతో పాటు డిగ్రీ, జూనియర్ కళాశాలలు, పాఠశాలలలో అవగాహన కార్యక్రమాలు సమర్థవంతంగా చేపట్టాలని సూచించారు. డ్రగ్స్ నిర్మూలన కోసం లైన్ డిపార్ట్మెంట్స్ ఒకటిగా కలిసి పని చేయాలని తెలిపారు. ప్రతి స్కూల్ కాలేజీలలో మత్తు పదార్థాల నిర్మూలనకు కమిటీలను కొనసాగిస్తూ, విద్యార్థులు అన్ని రకాల మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండేలా అవగాహన కల్పించాలన్నారు. డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలతో కలిగే నష్టాలపై అవగాహన కల్పించేందుకు వ్యాసరచన, డిబేట్, పోటీలు నిర్వహించాలని తెలిపారు. నిరంతరం తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయంతో తాము ముందుకు వెళ్లి గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు కృషి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు సమ్మయ్య, అన్వేష్, జిల్లా వైద్యాధికారి రజిత, ఇంటర్మీడియట్ విద్యాధికారి శ్రీనివాస్, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, డీఏఓ అఫ్జల్ బేగం, ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష తదితరులు పాల్గొన్నారు.



# వాతావరణ కాలుష్యంపై వక్తృత్వ పోటీలు

అక్షర విజేత, చందుర్తి / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :




చందుర్తి మండలం సనుగుల గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వాతావరణ కాలుష్యం మరియు పరిసరాల పరిశుభ్రత శీర్షికపై గురువారం వక్తృత్వ పోటీలను నిర్వచించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రేగొండ సత్యనారాయణ బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కటుకూరి ముఖేష్ మాట్లాడుతూ అడవులను అధికంగా నరికి వేయడం, విపరీతంగా ప్లాస్టిక్ వినియోగించి వాటి వ్యర్థాలను పడవేయడం, పంటలకు క్రిమిసంహారిక మందులు అధికంగా వాడటం, నిత్య జీవితంలో ప్రయాణ సాధనాల నుండి వచ్చే పొగ, ఫ్యాక్టరీల నుండి వచ్చే ఉద్గారాలు నదుల్లోకి వదిలి వేయడం వలన వాతావరణం కాలుష్యం పెరుగుతుందని అన్నారు. పరిసరాలలోని చెత్తను కాల్చివేయకుండా భూమిలో పాతి కపోస్టు ఎరువుగా తయారు చేసుకుంటే పంటలకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. వాతావరణ కాలుష్యాన్ని తగ్గించి పర్యావరణాన్ని పరిరక్షించడం కోసం మొక్కలను అధికంగా నాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మేకల పద్మ, కోరెపు శ్రీనివాస్, న్యాతరి నాగమణి, చింతల హరిష్మా, యాస నవ్య, ఎగోళం మాధవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి

## రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ కార్యదర్శి డీఎన్ లోకేష్ కుమార్





**అక్షర విజేత, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**

సెర్ప్ క్రింద నిర్దేశించుకున్న లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసేందుకు అధికారులు కృషి చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ కార్యదర్శి డీ.ఎన్. లోకేష్ కుమార్ అన్నారు. గురువారం రాష్ట్ర పంచాయతీ శాఖ కార్యదర్శి డీ.ఎన్. లోకేష్ కుమార్ సెర్ప్ కార్యక్రమాలపై సెర్ప్ సీఈఓ డి. దివ్య తో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ కార్యదర్శి డీ.ఎన్. లోకేష్ కుమార్ మాట్లాడుతూ యాసంగి మార్కెటింగ్ సీజన్ లో సెర్ప్ ద్వారా ఏర్పాటు చేయబోయే ఐకేపి కొనుగోలు కేంద్రాల సంఖ్య గణనీయంగా పెంచాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారని తెలిపారు. ప్రస్తుతం 33 శాతం ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఈ సీజన్ నుంచి 50 శాతానికి పెంచేలా ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. జిల్లాలలో ఇతర శాఖల ద్వారా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలు చేయలేని పక్షంలో ఆ కేంద్రాలను ఐకేపి లకు బదిలీ చేయాలని, అదనపు వరి ధాన్యం దిగుబడి నేపథ్యంలో నూతన కేంద్రాల ఏర్పాటు సైతం స్వశక్తి మహిళా సంఘాలచే ప్రారంభించాలని కలెక్టర్ లకు తెలిపారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తేమ శాతం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, ఇతర సామాగ్రి అందించాలని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలు మహిళ సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు.

కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసినందుకు పౌరసరఫరాల శాఖ నుంచి రావాల్సిన కమిషన్ మహిళా సంఘాలకు అందడం లేదని దీనిపై జిల్లా స్థాయిలో కలెక్టర్లు సమీక్ష నిర్వహించి పెండింగ్ కమిషన్ చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని, గన్ని బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ చేపట్టాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా ప్రతి మండలంలో గోదాముల నిర్మాణానికి సంకల్పించారని, ప్రస్తుతం ఏ మండలాల్లో గోడౌన్లు లేవో గుర్తించి అక్కడ మహిళా సంఘాల ద్వారా గోడౌన్ నిర్మించేందుకు గల అవకాశాలను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. స్వశక్తి మహిళా సంఘాలచే రైస్ మిల్లుల ఏర్పాటు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. పౌర సరఫరాల శాఖ, సెర్ప్ సమన్వయంతో భారత ఆహార సంస్థకు బియ్యం సరఫరా చేసే దిశగా కార్యాచరణ తయారు చేసుకోవాలని అన్నారు. దివ్యాంగులకు యూడిఐడి కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు.

జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా రివ్యూ నిర్వహించి దివ్యాంగులకు నిర్ధారణ పరీక్షల నిర్వహణ కోసం స్లాట్ బుకింగ్ ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు. నూతన దరఖాస్తులలో రీన్యూవల్స్ కు ప్రాధాన్యతగా షెడ్యూల్ చేయాలని అన్నారు. నిర్ధారణ క్యాంపుల నిర్వహణ కోసం ఆసుపత్రిలో అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ లకు సూచించారు. దివ్యాంగులకు ప్రభుత్వ కార్యాలయాల్లో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, అవసరమైన నిధులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. కుటుంబంలో వృద్ధాప్య పింఛన్ పొందుతున్న వృద్ధులు ఎవరైనా మరణిస్తే, వారి జీవిత భాగస్వామికి అర్హత ఉంటే వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని కలెక్టర్ లకు సూచించారు. డిఆర్డిఓ, ఎంపిడిఓ, పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ కమిషనర్లతో సమావేశం నిర్వహించి ఇటువంటి కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. 3 నెలలు ఫించన్ తీసుకొని లబ్ధిదారులు వలస వెళ్లినట్లు షిష్టం నమోదు చేస్తుందని అన్నారు. ప్రస్తుతం మన దగ్గర 2 లక్షల 55 వేల 262 లబ్ధిదారులు వలస వెళ్లినట్లు ఉందని, ఈ వివరాలను అధికారులు రివ్యూ చేసుకొని పెన్షన్ తీసుకోక పోవడానికి గల కారణాలు తెలుసుకోవాలని, లబ్ధిదారులు మరణిస్తే వివరాలను అప్ డేట్ చేయాలని అన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలను స్వశక్తి మహిళా సంఘాలతో ట్యాగింగ్ చేసి స్కూల్ యూనిఫాం కుట్టు ప్రక్రియ సకాలంలో జరిగేలా చూడాలని అన్నారు. స్కూల్ యూనిఫాం కుట్టు పనులకు సంబంధించి అవసరమైన కటింగ్ మిషన్, ఇతర పరికరాలు సిద్ధం చేసుకోవాలని, మహిళా సంఘాల ద్వారా కుట్టు పనులు వేగవంతం అయ్యేలా చూడాలని, జూన్ నెల వరకు ఈ పనులు పూర్తి కావాలని అన్నారు. స్కూల్ యూనిఫామ్ కుట్టు పనులకు సంబంధించి కూలీ క్రింద 50 రూపాయలు మాత్రమే వచ్చినట్లు మహిళా సంఘాల సభ్యులు చెబుతున్నారని, దీనిని క్షేత్రస్థాయిలో కలెక్టర్లు రివ్యూ చేసి పెండింగ్ చెల్లింపులకు సంబంధించిన బిల్లులు సమర్పించేలా చూడాలని, ప్రభుత్వానికి సమర్పించిన ప్రతి బిల్లు చెల్లింపు పూర్తవుతుందని అన్నారు. స్వశక్తి మహిళ సంఘాల ద్వారా సృష్టించబడిన స్విచ్చింగ్ సెంటర్ లు పూర్తి స్థాయిలో వినియోగించేలా ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలకు యూనిఫామ్ కుట్టిన తర్వాత ప్రైవేట్ గా కూడా కుట్టు పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. బ్లౌజ్, పెటికోట్ కుట్టడం వంటి ఆర్డర్ తీసుకోవాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని, ముందుగా జిల్లా స్థాయిలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు అనువైన భూములు గుర్తించాలని అధికారులకు సూచించారు. అసెంబ్లీ నియోజకవర్గాలు, మండల కేంద్రాల స్థాయిలలో కూడా పెట్రోల్ బంకుల ఏర్పాటుకు కార్యాచరణ ఉంటుందని ఆయన అధికారులకు తెలిపారు. మహిళలు చేపట్టే పెట్రోల్ బంక్ లలో ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ స్టేషన్, పిల్లలు ఆడుకునేందుకు ఆట స్థలం, క్యాంటీన్, చిన్న చిన్న హెూటల్స్ ఏర్పాటు చేసేందుకు వీలుగా ఉండాలని అన్నారు. మహిళా శక్తి మాల్స్ ఏర్పాటు కూడా అవకాశాలు కల్పించాలని అన్నారు. జిల్లా సమాఖ్య భవన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, నవంబర్ నాటికి వీటిని ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామీణ సెల్ఫ్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటుకు అనువైన స్థలాల ఎంపిక చేయాలని, అనువైన స్థలం ఎంపిక చేసిన వెంటనే ఎన్.ఆర్.ఐ.టి నుంచి 50 లక్షల రూపాయల గ్రాంట్ వస్తుందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ కింద షాప్స్ ఏర్పాటుకు ప్రతి జిల్లాకు లక్ష్యాలు నిర్దేశించడం జరిగిందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ లలో ప్రజలకు అవసరమైన సామాగ్రి అందుబాటులో ఉండాలని, బజార్ ఎల్లప్పుడూ ప్రజలతో కిటకిటలాడేలా ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలలో వివిధ సమయాలలో నిర్వహించిన తనిఖీలలో అవకతవకలు గమనించి లైసెన్స్ రద్దు చేసిన పెట్రోల్ బంక్ లను మహిళా సంఘాలకు కేటాయించాలని అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు 10 లక్షల ప్రమాద బీమా, 2 లక్షల సాధారణ బీమా పథకం ప్రభుత్వం అమలు చేస్తుందని, మరణించిన మహిళా సంఘాల సభ్యుల సరైన డాక్యుమెంట్ లను పరిశీలించి సరైన లబ్ధిదారులకు ఈ సహాయం అందేలా చూడాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా రివ్యూ నిర్వహించి జిల్లాలో ఎంతమంది మహిళా సంఘాల సభ్యులు మరణించారు, వారిలో ఎంత మందికి ప్రమాద బీమా, సాధారణ భీమా అమలు అవుతుంది పరిశీలించి సంబంధిత లబ్ధిదారులకు సహాయం అందజేయాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ శేషాద్రి, మెడికల్ సూపర్డెంట్ లక్ష్మీనారాయణ, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ రజిత, డిసిఎస్ఓ. వసంత లక్ష్మి. ఎల్డిఎం. మల్లికార్జున్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కోటి రూపాయలకు టోకరా వేసిన బీ జే పీ మహిళ నాయకురాలు

### పోలీసులతోపాటు అర్బన్ ఎమ్మెల్యే, బీజేపీ జిల్లా అధ్యక్షుడికి బాధితుల ఫిర్యాదు.



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన ఓ మహిళ బీ జే పీ నాయకురాలు కోటి రూపాయలకు టోకరా వేసిన సంఘటన వెలుగులోకి వచ్చింది. తన సమీప బంధువుల వద్ద వడ్డీ ఆశ చూపి కోటి రూపాయలకు టోకరా వేయడంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంబంధిత పోలీసులు ఫిర్యాదు పై స్పందించకపోవడంతో బిజెపి నాయకురాలిపై అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్త తో పాటు బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారికి గురువారం ఫిర్యాదు చేశారు. నగరంలోని పూసాల గల్లీకి చెందిన బిజెపి మహిళా నాయకురాలు తన బంధువుల దగ్గర అధిక వడ్డీలు చెల్లిస్తానని ఆశ కల్పించి తీసుకున్న డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందుల గురి చేయడంతో బాధితులు నగరంలోని వన్ టౌన్,రెండవ టెన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు స్పందించకపోవడంతో నిజామాబాద్ ఏసిపి రాజా వెంకటరెడ్డికి ఫిర్యాదు చేసి తమ గోడును వెల్లబోసుకున్నారు. అక్కడ కూడా న్యాయం జరగడంతో సదరు మహిళ నాయకురాలిపై అర్బన్ ఎమ్మెల్యే, బిజెపి జిల్లా అధ్యక్షుడు కి ఫిర్యాదు చేసి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. పార్టీ పేరు చెప్పి తమని బెదిరింపులకు పాల్పడుతుందని సదరు మహిళపై పార్టీ పరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ముదిరాజు సంఘ జిల్లా అధ్యక్షులకు సన్మానం

**అక్షర విజేత, చందుర్తి / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**




నూతనంగా ఎన్నికైన రాజన్న సిరిసిల్ల జిల్లా ముదిరాజు సంఘం అధ్యక్షులు చోక్కల రాము, మత్య పారిశ్రామిక సంఘం చైర్మన్ చొప్పరి రామచంద్రం, కార్యవర్గ సభ్యులను చందుర్తి మండల కేంద్రంలోని మండల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు తుపాకుల రవి కార్యవర్గ సభ్యులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చొక్కాల రాము మాట్లాడుతూ ముదిరాజు సంఘ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని ముదిరాజుల సమస్యలను పరిష్కరించుటంలో అందరి సహకారంతో ముందుకు వెళ్తానని, జిల్లా, మండల నాయకులతో కలిసి ముదిరాజులను బిసి-ఏ లో చేర్చుటకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తానని తెలిపారు. మండల కేంద్రంలోని ముదిరాజ్ సంఘ భవన నిర్మాణం పూర్తికాక కొంత పని పెండింగ్ లో ఉన్నందున భవన నిర్మాణం కోసం తమవంతు సహాయంగా మండల కేంద్రానికి చెందిన ఎన్నారై మోతే రాములు లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించగా ముదిరాజు సంఘ కార్యదర్శి బొజ్జ కనకయ్య పదివేల రూపాయలను భవన నిర్మాణానికి ఆర్థిక సహాయంగా అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా సంఘ ఉపాధ్యక్షులు పంబాల దేవరాజు, నరసయ్య, రేగుల పర్శరాములు, మర్రిపల్లి రమేష్, కంకణాల శేఖర్, సర్గు నరేష్, మండల కార్యవర్గ సభ్యులు అంబరి శేఖర్, పిట్టల బాబు, వెంకటస్వామి, బొజ్జ కనకయ్య, తునికి నరసయ్య, లాల దేవయ్య, పంబాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలు పెండింగ్‌లో పెట్టవద్దు..



### ప్రజా భవన్ నోడల్ ఆఫీసర్ దివ్యా దేవరాజన్
### వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్



**అక్షర విజేత, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**

ప్రజావాణిలో వచ్చే అర్జీలు పెండింగ్ లో పెట్టవద్దని ప్రజా భవన్ నోడల్ ఆఫీసర్ దివ్యా దేవరాజన్ ఆదేశించారు. ప్రజా భవన్ ప్రజావాణి దరఖాస్తులు, ఎన్ బీఎఫ్ఎస్ తదితర అంశాలపై గురువారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు (రెవెన్యూ) వారితో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజా భవన్ నోడల్ ఆఫీసర్ దివ్యా దేవరాజన్ మాట్లాడారు. ప్రజావాణి లో వచ్చే దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. దరఖాస్తుదారులు ఒకే ఆర్జీని పట్టుకొని పదే పదే రాకుండా చూడాలని ఆదేశించారు. అర్హులైన వారి సమస్యలు తప్పకుండా పరిష్కారం కావాలని స్పష్టం చేశారు. ఈ విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఎన్ బీఎఫ్ఎస్ పై ప్రచారం చేయాలని, అర్హులందరికీ సహాయం అందేలా చూడాలని తెలిపారు. తహసీల్దార్లు, ఆర్డీవో లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పలువురు అధికారులు పాల్గొన్నారు.

## "ఒకే దేశం, ఒకే ఎన్నిక-ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే విజన్



### పదేపదే ఎన్నికలు కాదు, సమగ్ర అభివృద్ధి లక్ష్యం
### బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

ఒకే దేశం -ఒకే ఎన్నిక" విధానం ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడమే కాకుండా దేశ అభివృద్ధికి గట్టినడుగుగా నిలవనుందని బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి అన్నారు. గురువారం నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం లో తిరుమల నర్సింగ్ కళాశాల లో ఒకే దేశం ఒకే ఎన్నిక బీజేపీ దృష్టి కోణం భారతదేశం లో ఏకకాళికా ఎన్నికల సంస్కరణాల కార్యశాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విజన్ మేరకు ". దేశవ్యాప్తంగా పదేపదే జరిగే ఎన్నికల వల్ల అభివృద్ధి కార్యక్రమాలు అడ్డంకులకు గురవుతుండటమే కాకుండా, ప్రజాధనం వృధాగా ఖర్చవుతోందని, ఈ సమస్యకు పరిష్కారంగా ఒకే సారి ఎన్నికల ద్వారా పాలనను మరింత సమర్థంగా మార్చే దిశగా బీజేపీ కట్టుబడి ఉందని అన్నారు. ఈ విషయంలో ప్రజల మద్దతు కీలకం. ఒకే సమయంలో లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీ, స్థానిక సంస్థల ఎన్నికలు జరపడం వల్ల పాలనా వ్యవస్థలో సమన్వయం పెరుగుతుందని, అభివృద్ధి ప్రణాళికలు నిరంతరాయంగా అమలు చేయగలుగుతాం.దీనిపైన మన భారత దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉంది కాబట్టి మొదటి మద్దతు మీ కళాశాల నుంచే కోరడం జరుగుతుందని

బీజేపీ, ప్రజాస్వామ్య పరిరక్షణకు, దేశ ప్రగతికి నిబద్ధతతో పని చేస్తోంది. "ఒకే దేశం %-% ఒకే ఎన్నిక" విధానాన్ని ప్రజలందరూ స్వాగతించి, దేశ భవిష్యత్తును మరింత బలంగా తీర్చిదిద్దేందుకు మద్దతుగా నిలవాలని కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమం లో రూరల్ కన్వీనర్ పద్మ రెడ్డి, మండల అధ్యక్షులు చంద్రకాంత్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సతీష్ రెడ్డి,ఓబీసీ మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి శంకర్ రెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబెర్ ఓం సింగ్,వన్ నేషన్ వన్ ఎలక్షన్ బీజేవైఎం ఇంచార్జి అమండ్ విజయ్ కృష్ణ,బీజేపీ సీనియర్ నాయకులు సురేష్, లక్ష్మణ్ చౌకి,నవీన్, సుదర్శన్, బాలన్న,విష్ణు, రత్నం పటేల్, బీజేపీ నాయకులు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



# వాళ్లతో నటించాలని ఉంది

బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ నటిస్తున్న చిత్రం 'సికందర్'. ఈ మూవీ ఈ నెల 30న విడుదల కానున్నది. ఓ కార్యక్రమంలో సల్మాన్ మాట్లాడుతూ యువ హీరోయిన్లతో కలిసి పని చేసేది వారికి పెద్ద వేదిక. అవకాశాలు ఇవ్వదానికి మాత్రమేనన్నారు. తాను అనన్య, జాన్వీతో కలిసి పని చేయాలనుకుంటే తనను జనం ఇబ్బందిపడుతారని.. వయసు వ్యత్యాసం గురించి మాట్లాడుతారని.. అయినా వారితో కలిసి పని చేస్తానని చెప్పాడు. గత కొద్దిరోజుల ఈ మూవీలో రష్మికకు సల్మాన్ తండ్రిలా ఉన్నాడని, ఇద్దరి మధ్య 31 సంవత్సరాల ఏజ్ గ్యాప్ ఉందని పలువురు సోషల్ మీడియా వేదికగా కామెంట్స్ చేస్తున్నారు. ఇటీవల జరిగిన ట్రైలర్ లాంచ్ ఈవెంట్ ట్రోల్స్‌పై సల్మాన్ స్పందించాడు. ఏజ్ గ్యాప్ విషయంలో రష్మికు ఎలాంటి ఇబ్బంది లేదని.. ఆమె తండ్రికి కూడా లేని సమస్య మీకెందుకు అంటూ ప్రశ్నించారు.





# లుక్కు మార్చిన రుహానీ

ప్రముఖ నటి రుహానీ శర్మ గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. 2013లో మోడలింగ్ రంగంలోకి అడుగు పెట్టింది. ఆ తర్వాత సినిమా రంగంలోకి రావాలనుకున్న ఆమె తొలిసారి పంజాబీ పాట అయిన 'పూడి తూ పటాకా' అనే పాట ద్వారా ఇండస్ట్రీకి పరిచయమైంది. ఇక 2017లో 'కడైసి బెంచ్ కార్తీ' అనే తమిళ్ సినిమా ద్వారా సినీ రంగంలోకి అడుగుపెట్టిన ఈమె.. 2018లో 'చి.లా. సౌ' అనే సినిమాతో తెలుగులోకి కూడా అడుగుపెట్టింది. ఇక తర్వాత తెలుగులో 2020లో వచ్చిన హిట్ సినిమాతో భారీ పాపులారిటీ అందుకున్న ఈమె.. ఆ తర్వాత అదే ఏడాది డర్టీ హరి సినిమాలో కూడా నటించింది. అంతేకాదు నూటొక్క జిల్లాల అందగాడు, హర్, సైంధవ్, ఆపరేషన్ వాలెంటైన్ వంటి చిత్రాలలో నటించి మెప్పించింది. ఇక చివరిగా శ్రీరంగనీతులు సినిమాలో నటించి అబ్బురపరిచిన ఈమె.. ఇప్పుడు సోషల్ మీడియాలో నిత్యం ఆక్టివ్ గా ఉంటూ గ్లామర్ తో యువతను చంపేస్తోంది. తాజాగా పింక్ కలర్ ఫ్రాక్ ధరించిన ఈమె.. టాప్ అందాలతో థూమ్ అనిపించింది. మొత్తానికి అయితే రుహాని శర్మ షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో చాలా వైరల్ గా మారుతున్నాయి .



# ఈషా క్యూట్ లుక్స్

తెలుగు అమ్మాయి అంతకు ముందు ఆ తర్వాత సినిమాతో హీరోయిన్‌గా పరిచయమైంది.. తెలుగులో పలు సినిమాలు చేసింది.. కానీ ఒక్క మూవీ కూడా స్టార్ ఇమేజ్ ను అందించలేదు. తెలుగులోనే కాదు తమిళ్, మలయాళం ఇండస్ట్రీలో కూడా సినిమాలు చేసింది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే కుర్ర హీరోయిన్ లేటెస్ట్ ఫొటోలతో నింపేస్తుంది. తాజాగా న్యాచురల్ లుక్ లో కసి చూపులతో కవ్విస్తున్న ఫోటోలను షేర్ చేసింది. ప్రస్తుతం ఆ ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.




# ట్రెండింగ్ సాంగ్


అద్దాల మేడలున్నాయే.. మేడల్లా మంచి బీర లున్నాయే.. సాంగ్ యూట్యూబ్‌లో మిలియన్ల వ్యూస్‌తో దూసుకుపోతుంది. ఈ పాటకి 124 మిలియన్లకి పైగా వ్యూస్ దక్కాయి. ఇటీవలే ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సింగర్ రామ్ రాథోడ్.. ఈ పాటకు మొత్తం 5 లక్షలు ఖర్చు పెట్టినట్లు తెలిపారు. కేవలం షూటింగ్ కోసం 3.5 లక్షల వరకు ఖర్చు కాగా.. మ్యూజిక్, ఇతర వాటి కోసం మరో 2 లక్షలు ఖర్చు అయిందని తెలిపారు. కాగా, సాంగ్ విడుదలై మంచి రెస్పాన్స్ వచ్చిన తర్వాత యూట్యూబ్ నుంచి దాదాపు 20 లక్షలు వరకు వచ్చినట్లు తెలిపారు. 2025 జనవరిలో విడుదలైన ఈ సాంగ్.. ఇప్పటి వరకు యూట్యూబ్ లో 124 మిలియన్ వ్యూస్ సొంతం చేసుకోగా, రానున్న రోజుల లో మరింత పెరిగే అవకాశం ఉంది.

# 'వీర ధీర సూరన్' వాయిదా?

విక్రమ్ నటించిన సినిమా వీర ధీర సూరన్ - పార్ట్ 2. ఎస్. ఏ అరుణ కుమార్ దర్శకత్వం వహించిన ఈ సినిమా ఎప్పుడో షూటింగ్ ఫినిష్ చేసుకుని అనేక సార్లు రిలీజ్ వాయిదా పడుతూ 27న వరల్డ్ వైడ్ రిలీజ్ అని ప్రకటించారు. చివరి నిమిషంలో ఈ సినిమా మార్నింగ్ షోస్ ను రద్దు చేసారు. వీర ధీర సూరన్ రిలీజ్ కు సంబంధించి ఢిల్లీ హైకోర్ట్ లో కేసు నమోదయింది. బీవీ ఎంటర్‌టైన్‌మెంట్ అనే సంస్థ, ఈ చిత్రానికి ఫైనాన్షియర్ గా వ్యవహరించింది. అయితే ఈ సినిమాకు సంబంధించి అన్ని హక్కులను తామే కలిగి ఉన్నామని, అలాగే థియేటర్ రిలీజ్ కు సంబంధించి నిర్మాతలు తమతో చేసుకున్న ఒప్పందాలను ఉల్లంఘించారని మాకు చెల్లించవలసిన రూ. 7 కోట్ల బకాయిలు చెల్లించాకే సినిమాను విడుదల చేయాలని కోర్ట్ లో కేసు వేయడంతో రిలీజ్ విషయంలో చిక్కులు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో వరల్డ్ వైడ్ గా వీర ధీర్ సూరన్ మార్నింగ్ షోస్ క్యాన్సిల్ చేసారు. ఇప్పటికే బుకింగ్స్ చేసుకున్న వారికి రిఫండ్ చేస్తామని ప్రకటించారు. అందుకు గాను నిర్మాణ సంస్థకు 48 గంటల గడువు ఇచ్చింది ఢిల్లీ హై కోర్టు.

# రామ్ చరణ్ బర్త్ డే గిఫ్ట్ పెద్ది మూవీ ఫస్ట్ లుక్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ ఆర్సీ 16 కోసం అభిమానులు ఎంతో ఈగర్ గా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమాకు బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా ఫస్ట్ లుక్ రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా, అంటే మార్చి 27 న( ఈ రోజు) విడుదలైంది. ఈ ఫస్ట్ లుక్ పోస్టర్‌లో రామ్ చరణ్ తన స్టైలిష్, ఇంటెన్స్ అవతార్‌లో కనిపించాడు, ఇది అభిమానుల్లో భారీ ఉత్సాహాన్ని రేకెత్తించింది. ఫస్ట్ లుక్‌లో రామ్ చరణ్ గడ్డంతో కూడిన రగ్గడ్ లుక్‌లో, గ్రామీణ నేపథ్యంలో చాలా పవర్ ఫుల్ గా కనిపిస్తున్నాడు. ఇక ఈ సినిమాకు 'పెద్ది' టైటిల్ ను ఖరారు చేశారు. మైత్రీ మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్ ఈ ప్రాజెక్ట్ ను నిర్మిస్తున్నాయి.




printed , published and owned by DR.B.ANILKUMAR, @ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO:2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079, cell :7702866885 ,vijethatelugudaily@gmail.com